సాక్షి 24|7

మంచిర్యాల

ఆదివారం 20-8-2017

వయోవృద్ధులను
ఆదరించుదాం..

సోమవారం సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా సాక్షి వీకెండ్ స్పెషల్..

-7,8,9,10లో...





వర్షం కారణంగా శ్రీరాంపూర్ ఓసీపీలో నిలిచిన బొగ్గు వెలికితీత..

వర్షం..హర్షం

- అల్పపీడన ప్రభావంతో ఏకధాటిగా వాన
- పొంగిన వాగులు.. నిండుతున్న జలాశయాలు
- లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు చేరి ఇబ్బందులు
- జిల్లావ్యాప్తంగా 13.6 మిలీమీటర్లు నమోదు

- వివరాలు 2లో

27 ఎకరాలు 'భూదాన'మేనా?



భూదాన స్థలంలోకి వెళ్లకుండా తవ్విన కందకం

ఇప్పటికే 10 ఎకరాలు దారాదత్తం చేసిన భూదాన బోర్డు

- భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల పాలు
- మిగిలిన 27 ఎకరాలపై అనుమానాలు..
- గతంలో ఓసారి 'కృష్ణా'ర్పణం
- భూములు కొట్టేసేందుకే కలెక్టరేట్ నిర్మాణానికి అడ్డంకులు
- తాజాగా భూదాన భూముల్లోకి వెళ్లకుండా తవ్వకాలు జరిపిన రెవెన్యూ శాఖ

2లో..

స్థానికం 2

సాక్షి

మంచిర్యాల | ఆదివారం | ఆగస్టు | 20 | 2017



విద్యార్థిని సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్

పర్వతారోహణ చేసిన విద్యార్థికి సన్మానం

మంచిర్యాలటౌన్: కిలిమంజారో (5,895 మీటర్ల ఎత్తైన) పర్వతాన్ని అధిరోహించిన కుమురంభీం జిల్లా వాసి నాయిని మల్లేశ్‌ను మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్ శనివారం ఘనంగా సన్మానించారు. బెజ్జూరు మండలం రెబ్బెన గ్రామానికి చెందిన మల్లేశ్ ఆసిఫాబాద్ పీటీజీ పాఠశాలలో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్నాడు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్వో వెంకటి, ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కోఆర్డినేటర్ రమేశ్, ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, శ్రీనివాస్, స్వేరో జిల్లా అధ్యక్షుడు బన్న లక్ష్మణ్‌దాస్, స్వేరోస్ తీగల శ్రీనివాస్, రవీందర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్షం..హర్షం

మంచిర్యాలఅగ్రికల్చర్: అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. శనివారం ఉదయం నుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతం అయి ఉండి ఉరుములతో మొస్తరుగా మొదలై మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. అనంతరం రాత్రి వరకు అన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడుతూనే ఉంది. జిల్లా సగటున 13.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై నుంచి నీరు ప్రవహించింది. పట్టణాల్లోని శివారు కాలనీల్లోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. చెరువులు, కుంటల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఇన్ని రోజులు నీరు లేక బీడుగా ఉన్న పొలాల గట్లకు గండ్లు పడ్డాయి. చెరువులను తలపించేలా పొలాలు అగుపించాయి. చెన్నూర్ మండలం సుద్దాల వాగు వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక వరద ఉధృతికి తెగిపోయింది. నెన్నెల మండల కేంద్రంలోని గొల్లవాడకు చెందిన సిరిగిరి శంకర్ ఇంటి గోడ కూలిపోయింది. కోటపల్లి, భీమిని, దండెపల్లి మండలాల్లోని గ్రామాలకు వెళ్లే లోలెవల్ వంతెనపైన నుంచి వరద నీరు పొంగి ప్రవహించింది. నీల్వాయి ప్రాజెక్టు 124 మీటర్లు కాగా 122 మీటర్లకు చేరుకుంది. ఇన్‌ఫ్లో 0.1677 క్యూసెక్కులు ఉంది. గొల్లవాగు ప్రాజెక్టు నీటిమట్టం 155.50 మీటర్లు కాగా ప్రస్తుతం 152.30 మీటర్లకు చేరుకుంది. ఇన్‌ఫ్లో 23.078 క్యూసెక్కులు ఉంది. ర్యాలీవాగు ప్రాజెక్టు సామర్థ్యం 151.50 మీటర్లు కాగా ప్రస్తుతం 147.40 మీటర్లకు చేరింది. ఇన్‌ఫ్లో 20.0 క్యూసెక్కులు ఉంది. జిల్లా అంతటా రెండు రోజులుగా వానలు విరివిగా కురుస్తుండడంతో రైతన్నలో ఆనందం నెలకొంది. రెండు నెలలుగా జిల్లాలో అనుకూల వర్షాలు కురవలేదు. మధ్యలో అప్పుడప్పుడు జల్లులు పలకరించినా, అవి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడంతో రైతులకు ఆశించిన ప్రయోజనం లేకపోయింది. ముఖ్యంగా వరినాట్లు వేయకుండా పొలాలు బీడుగా మారాయి. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిసాగు అలస్యంగా మొదలైంది. ఈ వానలు నాట్లకు ఉపయోగపడుతాయని రైతులు అంటున్నారు.

వర్షపాతం ఇలా..

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వర్షపాతం మండలాల వారీగా.. జన్నారంలో 13.2 మిల్లీమీటర్లు, దండేపల్లి 2.13, లక్సెట్టిపేట్ 12.6, హాజీపూర్ 9.4, కాసిపేట్ 10.6, తాండూర్ 8.6, భీమిని 12.3, కన్నెపల్లి 11.2, వేమనపల్లి 19.7, నెన్నెల 12.55, బెల్లంపల్లి 13, మందమర్రి 14.6, మంచిర్యాల 9.35, నస్పూర్ 9.2, జైపూర్ 10.55, భీమారం 10.28, చెన్నూర్ 11.3, కోటపల్లిలో 16.83 మిల్లీమీటర్లు కురిసింది. జిల్లా సగటున 13.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

వర్షంతో ఓసీపీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

శ్రీరాంపూర్(మంచిర్యాల): మంచిర్యాల జిల్లాలో శనివారం రోజంతా కురిసిన వర్షం వల్ల పలు గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురువడంతో అధికారులు మైనింగ్ ఆపరేషన్‌ను నిలిపివేశారు. శ్రీరాంపూర్ ఓసీపీలో రోజుకు రావాల్సిన వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. వర్షంతో ఓసీపీలోని డంప ర్లను, ఓబీ వాహనాలన్నింటికి ఉపరితలానికి తరలించారు. ఓబీ మట్టి పనులు కూడా నిలిచిపోయాయి. ప్రతి రోజ లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి తీసే పనులన్నీ ఆగిపోయాయి. ఓసీపీలో చేరిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు.

ఫుట్‌బాల్ పోటీలు వాయిదా

మంచిర్యాలస్పోర్ట్స్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించనున్న ఫుట్‌బాల్ పోటీలను వర్షం కారణంగా వాయిదా వేసినట్టు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.రాజయ్య తెలిపారు. పోటీలను ఈనెల 23న నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

27 ఎకరాలు 'భూదాన'మేనా?

సాక్షి, మంచిర్యాల:

జిల్లా కేంద్రంగా మారిన మంచిర్యాల పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన భూములు కనుమరుగవుతున్నాయి. కాలేజీ రోడ్డులోని 65, 707, 708లలోని 37.32 ఎకరాల భూదాన భూముల నుంచి 22 ఏళ్ల క్రితం దానమిచ్చిన 10 ఎకరాలతో తమకు సంబంధం లేదని స్వయంగా భూదాన యజ్ఞ బోర్డు స్పష్టం చేయడంతో ఇక్కడ మిగిలిన భూములపై సవాలక్ష అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక్కడ ఇప్పటికే 10 ఎకరాలు పరాధీనమై పోగా.. మిగతా 27 ఎకరాలు కూడా దక్కుతుందో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 22 ఏళ్ల క్రితం దానమిచ్చిన (అసైన్డ్) భూములను పదేళ్ల క్రితమే థర్డ్ పార్టీకి విక్రయించినట్లు చెపుతున్న బోర్డు వాటిపై తమకు ఎలాంటి హక్కు లేదని వివరణ ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇక్కడ మిగిలిన 27 ఎకరాలకు పైబడిన భూముల కోసం ప్రయత్నాలు సాగించిన రియల్ వ్యాపారులు మరోసారి లాబీయింగ్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. గతంలోనే ఓసారి ఈ భూములను 'పేదలకు' పంపిణీ చేసేందుకు ఆదేశాలు ఇచ్చిన భూదాన బోర్డు, నెల తర్వాత వెనక్కు తీసుకుంది. తాజాగా 10 ఎకరాల విషయంలో తీసుకున్న నిర్ణయం తరహాలోనే 'ఒకసారి దానం ఇచ్చిన తరువాత భూములను వెనక్కు తీసుకోం' అని మరో లేఖ ఇస్తే ఆ భూముల పరిస్థితి ఏంటనేది ప్రశ్న. భూదాన బోర్డు నిర్ణయంపై పట్టణవాసులతో పాటు కొందరు అధికారులు కూడా ఆందోళన చెందుతున్నారు.

మరో 24 ఎకరాల 'దానం'.. తిరిగి వెనక్కు

వినోబాభావే భావాలకు స్ఫూర్తి పొంది 1952లో గోనె రాజేశ్వర్‌రావు, రాజా వెంకటమురళీమనోహర్‌రావు 37.32 ఎకరాలు సర్కారుకు దానంగా ఇస్తే, 42 ఏళ్ల తర్వాత 1994లో ప్రభుత్వం భూదాన బోర్డు ద్వారా కుసుమతాయి దండేకర్, సత్యకాం దండేకర్‌లకు చెరో ఐదెకరాలు కట్టబెట్టింది. అయితే 2004 వరకు ఈ భూములకు కేర్‌టేకర్లుగా ఉన్న వీరిద్దరు తరువాత వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించిన విషయం తెలిసిందే. దీనిపై వివాదం కొనసాగుతున్న సమయంలోనే తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత మరోసారి భూమిని ఉదారంగా 'దానం' ఇచ్చారు. 2014 ఏప్రిల్ 19న భూదాన యజ్ఞ బోర్డు 707, 708లోని 24 ఎకరాలను ఎనిమిది మందికి సమానంగా పంచింది. మంచిర్యాలకు చెందిన కె.అనసూయ, బి. సంతోష్, చల్లా సుజాత, గంగ్ర సరోజన, కొడపాక అనసూయ, ఎం.వాణి, బి.పార్వతి, బి.ఆదిలక్ష్మిలకు తలా మూడెకరాల చొప్పున'దానం'గా భూదాన యజ్ఞ బోర్డు 'డి' ఫారం పట్టాలు ఇస్తూ లేఖ (ఏపీబీవైబీ/డి/5/97) జారీ చేసింది. వీరిలో పట్టణంలోనే బడా కూరగాయల వ్యాపారిగా కోట్లకు పడగలెత్తిన ఓ రియల్టర్ కుటుంబసభ్యులు ముగ్గురు, ఆయన సన్నిహితులు, బినామీలు మిగతా ఐదుగురున్నారు. వీరందరికి మూడేసి ఎకరాల చొప్పున భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడిన తరువాత స్థానికులు జరిపిన ఆందోళనతో నెలరోజుల్లోనే ఉత్తర్వులు వెనక్కు తీసుకుంటూ అప్పటిబోర్డు కార్యదర్శి మరో లేఖ జారీ చేశారు.

భూదాన్ భూములపై చావని పెద్దల ఆశలు

కూరగాయల వ్యాపారి కుటుంబానికి, ఆయన సన్నిహితులకు కేటాయించిన 24 ఎకరాలను భూదాన బోర్డు తిరిగి వెనక్కు తీసుకున్నప్పటికీ, ఈ భూములపై కన్నేసిన వారి ఆశలు చావలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రయత్నాలు మరింత ముమ్మరమయ్యాయి. అప్పటికే అసైన్డ్ భూమి పదెకరాలు కొనుగోలు చేసిన వ్యక్తులకు సహకారం అందించిన నేతలు మిగతా 27 ఎకరాల భూములను కూడా దక్కించుకునేందుకు పావులు కదిపినట్లు తెలిసింది. ఇందులో భాగగానే కలెక్టరేట్ కోసం కేటాయించిన ఈ స్థలం నిర్మాణాలకు అనువైంది కాదని ఆపించే యత్నం చేశారు. కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్లు పిలిచిన తర్వాత ఈ భూమిని కాదని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికీ ఈ భూమిని కలెక్టరేట్‌కు వినియోగిస్తారా లేదా అనేది స్పష్టత రాలేదు. 22 ఏళ్ల క్రితం 'దానం' చేసిన పదెకరాల స్థలం ప్రైవేట్ వ్యక్తులదేనని బోర్డు చెప్పిన నేపథ్యంలో ఈ 27 ఎకరాలపై ఎప్పుడే ఉత్తర్వులు వెలువడుతాయోనని ఆందోళన వ్యక్తమవుతోంది.

రోడ్డు తవ్వి వదిలేసిన రెవెన్యూ

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా రెవెన్యూ శాఖ శుక్రవారం భూదాన బోర్డు స్థలాలకు వెళ్లే దారిని తవ్వేసింది. 'భూదానబోర్డు స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు వేశారని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆ దారిని మూసివేసేందుకు తవ్వాం' అని మంచిర్యాల తహసీల్దార్ సదానందం 'సాక్షి'కి తెలిపారు. 10 ఎకరాలను కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యక్తులు భూదాన బోర్డు భూముల నుంచే రోడ్డు వేసుకొని, ద్యూప్లెక్స్ నిర్మాణాలు చేపట్టినప్పుడు గానీ, భూదాన భూముల్లో ఇచ్చిన పట్టాలు చెల్లవని బోర్డు స్పష్టం చేసినప్పుడు గాని స్పందించని రెవెన్యూ శాఖ ఇప్పుడు రోడ్డు తవ్వి అక్కడ ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేసి వెళ్లింది. ఇప్పుడు పదెకరాలు ప్రైవేట్‌పరం అయిన నేపథ్యంలో తవ్విన రోడ్డును మళ్లీవినియోగంలోకి తెస్తారోలేదో చూడాలి.

కొనుగోలు చేసిన భూమే...

- అవకతవకలు లేవు
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే క్రమబద్ధీకరణ
- మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త మామిడిశెట్టి రమేష్





రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న భవనం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో కొనుగోలు చేసిన భూమిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే క్రమబద్ధీకరణ చేసిన భూమిని తాము కొనుగోలు చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త, మాజీ కౌన్సిలర్ మామిడిశెట్టి రమేశ్ శనివారం 'సాక్షి'కి వివరించారు. 1971లోనే గడప పోచయ్య పేరిట ఉన్న భూమిలో మున్సిపాలిటీ తరపున ఇంటి నంబరును సైతం అప్పట్లోనే ఇచ్చారన్నారు. 1933 నుంచే ఇక్కడి భూమి పలువురి చేతులు మారిందని తెలిపారు. అయితే తాము 2013లో భూమి కొనుగోలుకు అడ్వాన్స్ చెల్లించామని, అప్పటికి తన భార్య కౌన్సిలర్‌గా పోటీ కూడా చేయలేదన్నారు. కోర్టులో వివాదం నడుస్తున్న భూమికి తాము అడ్వాన్సు చెల్లించి, కబ్జాదారులుగా ఉన్న గడప ఆగమ్మ, గడప రాజేందర్ నుంచి కొనుగోలుకు డబ్బులు చెల్లించానన్నారు. కోర్టులో కేసు ఉండడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొంత ఆలస్యమైందని, కుటుంబసభ్యులు భూమిపై కోర్టుకు వెళ్లడం, తరువాత రాజీ కుదుర్చుకున్నారని తెలిపారు. అదే సమయంలో ప్రభుత్వం కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ చేసేందుకు జీవో 58, 59లను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆ భూమికి ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ విలువ ఆధారంగా ధరను చెల్లించి క్రమబద్ధీకరణను గడప రాజేందర్ 232 గజాలు, ఆగమ్మ 232 గజాలు చేసుకున్నారన్నారు. వారు చట్టప్రకారంగా క్రమబద్ధీకరణ చేసుకున్న భూమి 464 గజాలని తాను కొనుగోలు చేసి, చట్టపరంగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, అన్ని అనుమతులతో భవనం నిర్మిస్తున్నానని తెలిపారు. భూమిని కొనుగోలు చేసే సమయంలో తాము అధికారంలో లేమని, ఇప్పుడు అధికారంలో ఉండడంతో ఇబ్బందులు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

క్రమబద్ధీకరణ మేమే చేయించుకున్నాం...



గడప రాజేందర్, భూ యజమాని

రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న భూమికి సంబంధించి గడప రాజేందర్, గడప ఆగమ్మ కబ్జాదారులుగా ఉన్నాం. ఎన్నో ఏళ్ల నుంచి మా ఆధీనంలో ఉన్న భూమిలో ఇల్లు నిర్మించి ఉండేది. మున్సిపాలిటీ నుంచి మాకు ఇంటి నంబర్ సైతం ఇచ్చారు. ప్రభుత్వం 2014లో క్రమబద్ధీకరణ జీవో తేవడంతో ఎన్నో ఏళ్లుగా మా ఆధీనంలో ఉన్న మా భూమిని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డబ్బులు చెల్లించి పట్టా చేసుకున్నాం. క్రమబద్ధీకరణ తరువాతే మామిడిశెట్టి రమేశ్‌కు భూమిని అమ్మేశాం. ఇందులో రాజకీయ జోక్యం, భూకబ్జాల వంటివి ఏమీ లేవు.

రాష్ట్రస్థాయి క్యారమ్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీల ఎంపికలు శనివారం జరిగాయి. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల జిల్లాల నుంచి బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఆయా జట్లు ఈనెల 21 నుంచి 24 వరకు పెద్దపల్లి జిల్లా రామగుండంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నాయి.

ఎంపికైన జట్లు

మంచిర్యాల జిల్లా నుంచి బాలుర విభాగంలో ఎస్.మహేష్, ఆర్.సృజన్‌కుమార్, కె.మల్లేష్, బి.సురేష్, ఎం.రమేష్, కె.శ్రీను ఎంపికయ్యారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి బాలుర జట్టుకు రాహుల్ అగర్కార్, డి.శ్యాసుందర్, ఎ.రమేష్, జె.సుజిత్, ఎండీ.రంజాన్, ఆసిఫాబాద్ జిల్లా నుంచి షంషోద్దిన్, బి.రమేష్, బి.సురేందర్, డి.కళ్యాణ్, రియాజ్అహ్మద్, కె.అనిల్ ఎంపికయ్యారు.

మహిళల విభాగంలో..

మంచిర్యాల జిల్లా జట్టు నుంచి బాలికల విభాగంలో ఎన్.స్వాతి, అస్రఫ్ ఉన్నీషా, ఐ.సౌమ్య, కె.అశ్విక, ఎ.సాయి ప్రియ, బి.ప్రమిద, బి.ప్రియాంక. కుమురంభీం జిల్లా నుంచి పి.సబిత, బి,చరిష్మాగౌడ్, ఎస్.తిరుమల, పి.రమ్య, కె.మల్లిక, ఎస్.స్నేహ ఎంపికయ్యారు. ఈ ఎంపిక పోటీల్లో మంచిర్యాల జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కన్వీనర్ టి.రాజన్న, పీఈటీలు రాధారాణి, రాహుల్ అగర్కార్, రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థుల జట్టు



భౌ‘బోయ్’.. కుక్కలు..

ఈ నెల 8న జన్నారం మండల కేంద్రంలోని సంతలో వీధికుక్కలు తొమ్మిది మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అదే రోజు దండేపల్లి మండలం రంగంపల్లిలో కుక్కల దాడిలో మూడు గొర్రెలు మృతిచెందాయి.

లక్సెట్టిపేటలో పంద్రాగస్టు సందర్భంగా స్కూల్‌కు వెళ్లివస్తున్న ఆరుగురు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి.

- ఉమ్మడి జిల్లాలో కుక్కల బెడద
- పక్షం రోజుల్లో 20 మందిపై దాడి
- అందుబాటులో లేని యాంటీరేబిస్ వ్యాక్సిన్లు
- కాటుకు గురైతే ప్రైవేట్‌లో కొనాల్సిందే!

ఈ నెల 18న లోకేశ్వరం మండలం పుస్పూర్‌తండాలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. దాదాపు పది మందిపై దాడి తీవ్రంగా గాయపర్చింది. బాధితులను వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు ముథోల్‌లో మరో కుక్క పలువురిపై దాడి చేసి గాయపర్చింది..

మంచిర్యాలఅగ్రికల్చర్: ఉమ్మడి జిల్లాలో కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తుతున్నారు.ప్రతిరోజు ఎక్కడో ఓ చోట మనుషులతో పాటు మేకలు, గొర్రెల మందల పై దాడి చేస్తున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతా ల్లోని పలు వీధుల్లో గుంపులుగా తిరుగుతూ మహిళలు, పిల్లలపై ఎగబడుతున్నాయి. పక్షం వ్యవధిలో సుమారు 20 మందిని గాయపరిచాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మున్సిపల్, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. రాత్రి సమయాల్లో చేతిలో కర్ర లేనిదే బయటకు రాని పరిస్థితి. పశువులు కుక్క కాటుకు గురయితే యాంటీరేబిస్ వ్యా క్సిన్లు పశువైద్యాశాలల్లో అందుబాటులో లేవు. దీంతో ప్రైవేట్‌గా ఒక్కో ఇంజక్షన్ రూ.300 పెట్టి కొనుగోలు చేయాల్సి వస్తోందని పశువుల పెంపకందారులు చెబుతున్నారు.

అందుబాటులో లేని వ్యాక్సిన్లు..

ఉమ్మడి జిల్లాలో 26వేల వరకు వీధికుక్కలు, సుమారు రెండువేల వరకు పెంపుడు కుక్కలు ఉంటాయని పశుసంవర్ధక శాఖ అంచనా. అయితే యాంటీరేబిస్ వ్యాక్సిన్ కొరతతో పెంపుడు కుక్కలకు యజమానులు ప్రైవేట్‌గా కొనుగోలు చేసి వేయిస్తున్నారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం నాలుగైదేళ్ల నుంచి సరఫరా చేయకపోవడంతో పట్టణాలు, గ్రామాల్లో తిరిగే వీధి కుక్కలను సరైన సమయంలో వేయడం లేదు. ఫలితంగా కుక్కకాటు భారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 2011–12 సంవత్సరంలో మండల, మున్సిపల్ అధికారుల సాయంతో పశువైద్యులు గ్రామాలు, పట్టణాల్లో కొన్ని వీధి కుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సిన్ అందించారు. అనంతరం ఏళ్లు గడుస్తున్నా వ్యాక్సిన్ అందించకపోవడంతో రేబిస్ వైరస్ భారిన పడి కుక్కలు స్వైర విహారం చేస్తూ జనంపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి కుక్కలను పట్టే సిబ్బందిని రప్పించి టీకాలు వేయించేవారు.ఇందుకోసం ఒక్కో దానికి రూ. 200వరకు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఆర్థిక భారం అధికమవుతుందని ప్రభుత్వం మానుకున్నట్లు తెలిసింది. ప్రత్యేక నిధులు రాలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నాన్నారు.

కుక్కను వెంటనే చంపరాదు..

మనుషులు, పశువులను కరిచిన కుక్కను వెంటనే చంపకుండా పదిరోజులు దానిని పరిశీలించాలి. ఆలోగా కుక్క దానంతటదే మరణిస్తే రేబిస్ వ్యాధిగ్రస్తమైనదని భావించాలి. మరణించక పోతే ఆరోగ్యమైన కుక్కగా భావించకూడదు. పశువు చొంగలో రేబిస్ వైరస్ ఐదురోజుల పాటు జీవించివ్యాధిని వ్యాపింపజేస్తుంది.



పుస్పూర్‌తండాలో కుక్కల దాడిలో గాయాలపాలైంది వీరే..



గాయపడిన అలీఖాన్

కుక్క కరిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

పిచ్చికుక్క కాటువల్ల మనుషులు, పశువుల్లో సోకే అతి ప్రమాదకరమైన వ్యాధి రేబిస్. ఈ వ్యాధి కారక వైరస్ ఎక్కువగా నాడి మండలాన్ని ఆశించి వ్యాధిగ్రస్తం చేయడం వల్ల పక్షవాతం రావడం, మరణం సైతం సంభవిస్తుంది. కుక్కకరిచిన రెండు నుంచి మూడు వారాల తర్వాత వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

- పిల్లలు పెంపుడు కుక్కలతో ఆడకుండా జాగ్రత్త వహించాలి.
- వాటికి తప్పనిసరిగా నిర్ణీత వ్యవధిలో యాంటీరేబిస్ టీకాలు వేయించాలి.
- పిచ్చికుక్కల అని అనుమానం వస్తే వెంటనే స్థానిక ఆస్పత్రిలో యాంటీరేబిస్ వ్యాక్సిన్ వేయించాలి.
- కాటు వేసిన చోట వెంటనే చల్లటి నీటితో సబ్బుతో శుభ్రపర్చాలి.
- నాలుగు డోసులతో నొప్పిలేకుండా సాధారణ ఇంజక్షన్ ఇస్తారు.
- మనుషులు, పశువులను పిచ్చికుక్కలు కాటు వేస్తే వెంటనే వ్యాధి తీవ్రత పెరగకుండా నివారణ టీకాలు వేయించుకోవాలి.
- కుక్కకాటుకు గురైనా పశువులకు 0, 3, 7, 14, 28, 60,90 రోజుల్లో టీకాలు వేయించాలి.
- కాటు వేసినపుడు ఆలస్యం చేయకుండా చిన్నమెదడుకు చేరే లోపే టీకాలు వేయించాలి.

బయటకు వెళ్లలేని పరిస్థితి..



వీధి కుక్కలు బాగా పెరిగినయ్. జన్నారం అంగడిలో మొన్న తొమ్మిది మందిని కరిచినయ్. పిల్లలను స్కూల్‌కు పంపాలంటే తోడు వెళ్లాల్సి వస్తంది. చేతిలో కట్టె లేనిదే బయటకు వెళ్లలేని పరిస్థితి.

– మనోహర్, మందపెల్లి

వ్యాక్సిన్లు అందుబాటులో లేవు

యాంటీరేబిస్ వ్యాక్సిన్ ప్రభుత్వం నుంచి సరఫరా కావడంలేదు. కుక్కల పెంపకందారులు ప్రైవేట్‌గా కొనుగోలు చేసి తీసుకవస్తే ఇంజక్షన్ వేస్తున్నం. పశువులు కుక్క కాటుకు గురయితే ఆరు ఇంజక్షన్లు వేయించాలి. వ్యాక్సిన్లు కావాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– శంకర్, జిల్లా ఇన్‌చార్జి పశువైద్యాధికారి, మంచిర్యాల

సరస్వతీ పుత్రికకు ఆర్థిక సాయం

కలెక్టర్ చేతుల మీదుగా రూ.1.60లక్షలు అందజేత

మంచిర్యాలటౌన్: చదువులోనూ, ఆటల్లోనూ రాణిస్తూ మెడిసిన్‌లో సీటు సాధించి, ఫీజుకూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థిని దీపికకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆర్థిక సహాయంను కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. తాండూరు మండలం రేచిని గ్రామా నికి చెందిన తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, పద్మల కుమార్తె దీపిక ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో మంచి ర్యాంకును సాధించి మెడిసిన్‌లో సీటు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన దీపిక ఫీజుల నిమిత్తం ఇబ్బందులు పడుతుండగా ఆ విషయాన్ని కలెక్ట ర్‌కు తెలియజేయడంతో స్పందించారు. వివిధ శాఖలు, దాతల సహకారంతో రూ.1.60 లక్ష లను విద్యార్థినికి శనివారం అందజేశారు. రేచిని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదివిన దీపిక మండల టాపర్‌గా నిలిచింది. ఇంటర్మీడి యేట్ శ్రీ చైతన్య కళాశాలలో ఉచితంగా చదివింది. నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 38,159, రాష్ట్రస్థాయిలో 1,603 ర్యాంకులను సాధించింది. దీపిక చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతోనే చదువులో ముందుకు సాగింది. చదువుతో పాటు జాతీయ స్థాయిలో క్రీడాకారిణిగా రాణించడంతో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దీపిక పరిస్థితిని కలెక్టర్‌కు విన్నవించిన వెంటనే కలెక్టర్ స్పందించారని తెలిపారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్ ద్వారా రూ.60 వేలు, డీఆర్డీఏ జిల్లా సమాఖ్య వారు రూ.50 వేలు, ఉదారి చంద్రమోహన్‌గౌడ్ రూ. 50 వేలను కలెక్టర్ సమక్షంలో దీపికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ వెంకన్న, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, పెటా అసోసియేషన్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.



దీపికకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, అధికారులు

ఆదివారం ఆగస్టు | 20 | 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం / ఆదిలాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.2°/24.0° / 26.0°/21.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5


బుల్లితెర www.sakshi.com

SAKSHI TV సాక్షి

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుక రావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రొక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522



గిరిజనుల ఆణిముత్యం మల్లేశ్



మల్లేశ్‌తో ర్యాలీగా వస్తున్న అధికారులు



మల్లేశ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ చంపాలాల్
- పర్వతారోహకుడికి ఘన సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్: గిరిజనుల ఆణిముత్యం విద్యార్థి నాయిని మల్లేశ్ కిలిమంజారో పర్వతం ఎక్కి చరిత్ర సృష్టించాడని కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి కొనియాడారు. రాష్ట్రం నుంచి తొలిసారిగా ఆసిఫాబాద్‌లోని గిరిజన పాఠశాల తరపున సౌత్‌ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థి నాయిని మల్లేశ్ శనివారం జిల్లాకు రాగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద గిరిజన కుటుంబంలో పుట్టిన మల్లేశ్ మొక్కవోని దీక్షతో అనుకున్నది సాధించాడన్నారు. 5895 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని ఎక్కి గిరిజన విద్యార్థి దేశం, రాష్ట్రం, జిల్లాకు ఘనమైన పేరును తీసుకొచ్చారని కొనియాడారు. మల్లేశ్ కుటుంబాన్ని సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మల్లేశ్ ఆత్మవిశ్వాసమే ఆయన గెలుపునకు మార్గం అయిందన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే దిశగా అంకుఠిత దీక్షతో అహర్నిశలు శ్రమించి తన లక్ష్యాన్ని సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారన్నారు. మల్లేశ్‌ను తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో రాణించాలన్నారు. అంతకుముందు మల్లేశ్‌కు గిరిజన విద్యార్థులు స్థానిక చెక్‌పోస్టు వద్ద ఘన స్వాగతం పలికారు. మల్లేశ్ కుమురం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా నృత్యాలు చేస్తూ పాఠశాలకు చేరుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, ఏఎంసీ చైర్మన్ గంధం శ్రీనివాస్, డీఆర్డీవో శంకర్, ఆర్‌సీవో రమేశ్, ఉమ్మడి జిల్లా డీసీవోలు గంగాధర్, సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్, రాజా రాం, ఉప్పలయ్య, గిరిజన నాయకులు శంకర్, పోశయ్య, స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊశన్న, జిల్లా అధ్యక్షుడు హేమం త్ షిండే, పాఠశాలల పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానించిన ఎస్పీ


ఆసిఫాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారిగా ఆసిఫాబాద్‌లోని గిరిజన పాఠశాల తరపున సౌత్‌ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థి నాయిని మల్లేశ్‌ను శనివారం ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తన కార్యాలయంలో శాలువా, పూలమాలలతో సన్మానించారు. 14 ఏళ్ల వయస్సులోనే దృఢ సంకల్పంతో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ హబీబ్‌ఖాన్, సీఐలు, ఎస్సైలు, స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊశన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

శ్రీరాంపూర్(మంచిర్యాల): 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లు, బదిలీ ఫిల్లర్లను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆర్కే 7 గనిపై బదిలీ వర్కర్లు, బదిలీ ఫిల్లర్లు, జేఎంఈటీలను కలిసి వారి సమస్యలపై మాట్లాడారు. ఉన్నత చదువుల కోసం కంపెనీ ఎన్‌ఓసీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాక్టింగ్‌లను బట్టి యాక్టింగ్ ప్యానెల్‌లో తీసుకొని వారి అర్హత బట్టి ఆయా కేటగిరిల్లో ప్రమోషన్లు కల్పించాలన్నారు. ట్రైనింగ్ పీరియడ్‌ను రెండేళ్ల నుంచి ఐదు సంవత్సరాలకు పెంచడం వల్ల నష్టపోతున్నారని, దీన్ని రెండేళ్లకు చేసి బి గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై చర్చించడానికి ఆదివారం సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో వారితో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయూనియన్ బ్రాంచి సెక్రెటరీ కొట్టె కిషన్‌రావు, మైనింగ్ స్టాఫ్ రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వర్‌రావు, డివిజన్ ఇన్‌చార్జి సారేందర్ పాల్గొన్నారు.

సభ్యత్వ రుసుము నిలిపివేయాలి....

ఎన్నికలు నిర్వహించేంత వరకు గుర్తింపు సంఘానికి కార్మికుల నుంచి రికవరీ అయ్యే సభ్యత్వ రుసుమును నిలిపివేయాలని బ్రాంచి సెక్రెటరీ ల్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆర్కే 5 గనిపై కార్మికులను కలిసి మాట్లాడారు. మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

గోదావరి తాగునీరందించాలి



నస్పూర్: శ్రీరాంపూర్ ఆర్కే– 8 కాలనీకి గోదావరి తాగునీరు సరఫరా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఏరియాలోని అన్ని కాలనీలకు సింగరేణి యాజమాన్యం గోదావరి తాగునీరు అందిస్తూంది. ఆర్కే–8 కాలనీకి మాత్రం బావి నీరు సరఫరా చేస్తున్నారు. కార్మికులు అధికారుల దృష్టికి తీసు కెళ్లినా పట్టించుకోవడంలేదు.

– ఉయ్యాల నరేష్, ఆర్కే- 8 కాలనీ, శ్రీరాంపూర్

పక్కా భవనం నిర్మించాలి



దండేపల్లి: దండేపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలి. పంచాయతీ భవనంలో నిర్వహించడంతో చాలా ఇబ్బంది అవుతుంది. నిరుపయోగంగా ఏదైనా ఓ ప్రభుత్వ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించాలి. పాఠకులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– గోళ్ల రవి, దండేపల్లి

డ్రెయినేజీలు నిర్మించాలి



దండేపల్లి: మండల కేంద్రంలోని బెస్తవాడ నుంచి ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే రోడ్డుకిరువైపులా డ్రెయినేజీలు నిర్మించాలి. డ్రెయినేజీలు లేక సీసీ రోడ్డు కోతకు గురవుతుంది. దీంతో రోడ్డు పాడయ్యే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి డ్రెయినేజీలు నిర్మించాలి.

– ఎనగందుల దేవేందర్, దండేపల్లి

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ) 9010204423, మంచిర్యాల సిటీ 9603505050, మంచిర్యాల క్రైం 7396097175
మంచిర్యాల అర్బన్ 9866342353, మంచిర్యాల అగ్రికల్చర్ 9985600781, హాజీపూర్ 9849248188,
శ్రీరాంపూర్ 9063117769, నస్పూర్ 9177778751, లక్షెట్టిపేట 9849954456,
దండేపల్లి 9963306884, జన్నారం 9492132722

అందం, ఆకర్షణ బ్లౌజ్

- మగ్గం వర్క్ బ్లౌజ్‌లపై మగువల మనసు
- హుందాతనంతో పాటు అందం
- ఆసక్తి చూపుతున్న మహిళలు



బ్లౌజ్‌పై మగ్గం వర్క్ చేస్తున్న యువకుడు

మంచిర్యాలఅర్బన్: ఫ్యాషన్‌ను ట్రెండ్‌కు అనుగుణంగా మలచుకోవడంలో పురుషుల కంటే మహిళలే ముందుంటారు. అందం, అలంకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అందులోనూ దుస్తులు, నగలంటే అమితాసక్తి. దుస్తుల్లో ఎన్ని రకాలు, హంగులున్నా విభిన్నంగా మలచుకోవడం మహిళలకే దక్కుతుంది. అందులో ప్రత్యేకం మగ్గం వర్క్ బ్లౌజ్(జాకెట్)లు.

సందర్భం ఏదైనా ఆకర్షించే చీరలతో పాటు నగలతో సమానంగా మగ్గం వర్క్ బ్లౌజ్‌లకు మహిళలు ఆసక్తి చూపుతున్నారు. కాస్త హుందాగా ఆకర్షణీయంగా కనిపించేలా కోరుకుంటున్నారు. ఎక్కువగా శుభకార్యాలు, పూజల సమయంలో మగ్గం వర్క్ బ్లౌజ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. బ్లౌజ్‌లపై వివిధ డిజైన్స్ వేయిస్తూ వాడుతున్నారు.

మగ్గం వర్క్ బ్లౌజ్‌కు సాధారణంగా 3 నుంచి 7 రోజులు పడుతుంది. డిజైన్‌కు అనుగుణంగా ఒక్కో బ్లౌజ్ ధర రూ.1500ల నుంచి రూ.5వేల వరకూ పలుకుతుంది. చీర మామూలుగా ఉన్నా సరే బ్లౌజ్ డిజైన్‌గా ఉండడానికి మహిళలు కూడా ఆసక్తి చూపుతుండడంతో చిన్న పట్టణాల్లోనూ మగ్గం వర్క్ విస్తరిస్తుంది.

మగ్గం వర్క్‌లలో రకాలు..

ఇప్పుడు ఎక్కడ చూసినా మహిళల నోట వినిపించే మాట మగ్గం వర్క్స్ బ్లౌజ్‌లదే. ముత్యాల వర్క్.

త్రేడ్‌వర్క్, స్టోన్ వర్క్, చెమికి వర్స్, జరీ త్రెడ్ వర్క్, సింపల్ బోర్డర్ వర్క్, హెవీ డిజైనర్, పానీ వర్క్, కాజల్ డిజైన్స్, పువ్వులు, ఆకులు, పక్షులు, పికాక్, మ్యాంగో, ఎలిఫెంట్ తదితర ఆకృలతో రంగురంగుల డిజైన్ల బ్లౌజ్‌లు అందుబాటులో ఉన్నాయి.

ఇందులోనూ అద్దాల బ్లౌజ్‌లకు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు.

ఆసక్తి చూపుతున్నారు




ఇదివరకు సాధరణంగా రూ.150 నుంచి 200 వరకు కుట్టుకూలి చెల్లించి బ్లౌజ్ కుట్టించుకునేవారు. ప్రస్తుతం చీర కంటే బ్లౌజ్‌లు గ్రాండ్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. మహిళల అభిరుచులకు తగ్గట్టుగా జాకెట్లు కుట్టిస్తున్నాం. పెళ్లి కూతురు నుంచి మొదలు శుభకార్యాలకు మహిళలు ఎక్కువగా మగ్గం వర్క్ బ్లౌజ్‌కు ఆసక్తి చూపుతున్నారు.బ్లౌజ్ కోసం ఎంత ఖర్చయినా సరే వెనకాడటం లేదు.

– లతా, టైలర్ నిర్వాహకురాలు






పూసలు, ముత్యాలు, జరి త్రెడ్, చెమికి రకాల బ్లౌజ్‌లు



అద్దాల బ్లౌజ్




అధికారిక లెక్కల ప్రకారం మంచిర్యాల జిల్లా అక్షరాసత్య శాతం 64.22. ఇందులో మహిళల అక్షరాసత్య 55.19 శాతం కాగా పురుషుల అక్షరాసత్య 73.25 శాతంగా ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల అక్షరాసత్యలో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడిస్తున్నారు.

– మంచిర్యాల సిటీ

Youth Style







యువత అందానికి ప్రాధాన్యత ఇవ్వడం, సినీ స్టార్స్‌ను అనుకరించడం ఇటీవల కాలంలో ఎక్కువగా పెరిగింది. అందుకనుగుణంగా దుస్తుల నుంచి గాడ్జెట్స్ వరకూ అన్నింటా స్టైలిష్ కోరుకుంటున్నారు. అది చేతికి పెట్టే వాచ్(గడియారం) నుంచి బ్యాండ్ల వరకూ పాకింది. లగ్జరీ గడియారాలు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు ఆకర్షిస్తున్నాయి. వివిధ రకాలు మంచిర్యాల మార్కెట్‌లోనూ అలరిస్తున్నాయి.

– గెల్లు నర్సయ్య, 'సాక్షి' మంచిర్యాల ఫొటోగ్రాఫర్



వివరాలు తెలుసుకుంటున్న ట్రైయిని కలెక్టర్ క్రాంతిరెడ్డి

మన్మద్‌ను సందర్శించిన ట్రైయినీ కలెక్టర్

లోకేశ్వరం(ముథోల్): మండలంలోని మన్మద్ గ్రామాన్ని శనివారం ట్రెయినీ కలెక్టర్ క్రాంతిరెడ్డి సందర్శించారు. గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీల్లో రికార్డుల నిర్వహణ, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత వివరాల ను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట స్వచ్ఛభారత్ మిషన్ ప్రమోటార్ సుధీర్‌కుమార్, ఏజాజ్, ఎంపీడీవో సాయిరాం, సర్పంచ్ వజ్ర, గ్రామ కార్యదర్శులు ఆన్వర్‌పాషా, రఘువేంద ర్, సురేశ్, అశోక్,నాయకులు విఠల్‌దాదా, పండరిగౌడ్, గంగాధర్, భోజా రెడ్డి ఉన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సంఘం
రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజ్‌కుమార్

రెబ్బెన(ఆసిఫాబాద్): తెలంగాణ రాష్ట్ర డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెబ్బెన మండలంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన దుర్గం రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలవాల మధుసూదన్ నియామక ఉత్తర్వులను శుక్రవారం విడుదల చేసినట్లు రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 31 జిల్లాలో గల డీఎస్సీ అభ్యర్థుల పక్షాన ప్రభుత్వం నుంచి మెగా డీఎస్సీ కోసం అన్ని జిల్లాల్లోని డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చేస్తానన్నారు.



దుర్గం రాజ్‌కుమార్

సంస్కృతి ప్రతిబింబించేలా గిరి ఉత్సవాలు

ఐటీడీఏ పీవో, కలెక్టర్ కర్ణన్

ఉట్నూర్(ఖానాపూర్): ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆదివాసీ గిరిజన తెగలతో వచ్చే నెల 16, 17 తేదీల్లో గిరి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో, మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో గిరి ఉత్సవాల నిర్వహణపై అధికారులు, గిరిజన తెగల పెద్దలతో సమీక్ష నిర్వహించారు. గతేడాది ఎలాంటి అనుభవం లేకున్నా గిరి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. వచ్చే నెలలో నిర్వహించే ఉత్సవాలకు ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే కేస్లాపూర్ జాతరలో నిర్వహించిన విధంగా ఈ సారి గిరి ఉత్సవంలో సంప్రదాయ క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు బయటి ప్రపంచానికి తెలిసేలా సాంస్కృతిక శాఖను, జియోగ్రఫీ చానల్స్‌ను అహ్వానించాలన్నారు. ఈ సారి ఉత్సవంలో మహిళలు, పురుషుల కోసం వేర్వేరుగా ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గోపి, ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావ్, ఏపీవో జనరల్ నాగోరావ్, డీటీడీవో పోషం, ఐకేపీ ఏపీడీ రామకృష్ణ, పీఈటీసీ ప్రిన్సిపాల్ మనోహర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్వీ కర్ణన్

దసరా నాటికి వెల్‌నెస్ సెంటర్

- భవనాలు, సదుపాయాలను పరిశీలించాం
- రిమ్స్ ఎదురుగా ఉన్న క్వార్టర్‌లో ఏర్పాటు
- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో డాక్టర్ పద్మ

ఆదిలాబాద్‌అర్బన్: ఉద్యోగులు, జర్నలిస్టుల వైద్యసేవల కోసం జిల్లాకేంద్రంలో వెల్‌నెస్ సెంటర్‌ను దసరా పండుగ నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని ఆరోగ్యశ్రీ సీఈవో డాక్టర్ పద్మ తెలిపారు. ఇందుకు కావాల్సిన సదుపాయాలు, భవనాలను పరిశీలించామని, త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. శనివారం జిల్లాకు వచ్చిన ఆమె రిమ్స్ డైరెక్టర్ అశోక్‌ను కలిసి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు భవనాలు, సౌకర్యాల గురించి చర్చించారు. రిమ్స్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న క్వార్టర్లలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు సముఖంగా ఉన్నట్లు చెప్పారు. దసరా పండుగ నాటికి సెంటర్‌ను ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఉద్యోగులు, జర్నలిస్టులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారిపై ఆధార పడిన కుటుంబసభ్యుల కోసం ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సూచనల ప్రకారం కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వివరించారు. రిమ్స్ డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అశోక్, డీపీఆర్వో భీమ్‌కుమార్ పాల్గొన్నారు.



రిమ్స్ డైరెక్టర్ అశోక్‌తో చర్చిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో పద్మ

ఫారెస్ట్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఆదిలాబాద్‌రూరల్: టీఎస్‌పీఎస్‌సీ ఇటీవల ప్రకటించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్, రేంజ్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆదిలాబాద్ స్టడీ సెంటర్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 21 నుంచి 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వార్షికాదాయం గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంత అభ్యర్థులకు రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. ఇంటర్, డిగ్రీ మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ సమయంలో మధ్యాహ్నభోజనంతో పాటు టీ ఇస్తామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 08732-221280, సెల్‌నంబర్ 99496 84959లను సంప్రదించాలన్నారు.

24వ వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్‌కు గడువు

నిర్మల్‌అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-18 విద్యాసంవత్సరానికి డిగ్రీ (బీఏ ,బీకామ్, బీఎస్సీ) కోర్సులలో మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరం అడ్మిషన్ పొందడానికి ఆగస్టు 24వ తేదీ వరకు గడువు ఉందని, ఏ అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ ఫీజు చెల్లించవచ్చునని కోఆర్డినేటర్ సుధాకర్ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 5 వరకు రూ. 200 అదనపు ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చనన్నారు. ఇంటర్మీడియెట్ దానికి సమానమైన విద్యార్హత కలిగిన వారు అడ్మిషన్ పొందేందుకు అర్హులని తెలిపారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులతోపాటు, 2017 సంవత్సరంతో పాటు 2013, 2014, 2015, 2016లో అర్హత సాధించిన వారు ప్రస్తుతం డిగ్రీలో చేరవచ్చునన్నారు.

వైద్య శిబిరాలు, కౌన్సెలింగ్‌తో సీనియర్ సిటిజన్స్‌కు చేయూత

ఆదర్శంగా నిలుస్తున్న 'నిర్మల్ తెలంగాణ పెన్షనర్ల సంఘం'



రేపు వయోవృద్ధుల దినోత్సవం

నిర్మల్‌అర్బన్: విశ్రాంతి వయసుకే కానీ.. మనసుకు కాదు అని నిరూపిస్తున్నారు నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం సభ్యులు. ఉద్యోగ విరమణ అనంతరం సీనియర్ సిటిజన్స్‌కు వచ్చే ఆరోగ్య, కుటుంబసభ్యుల సమస్యల్లో అండగా నిలుస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, వైద్య శిబిరాల ద్వారా వృద్ధులకు సేవలందిస్తున్నారు. సంఘ సభ్యులంతా ఎప్పటికప్పుడు కలుసుకుంటూ, ఒకరి కష్టసుఖాలు మరొకరు పంచుకుంటున్నారు.

సేవలో.. అవిశ్రాంతం



హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న పెన్షనర్లు



నిర్మల్‌లోని పెన్షనర్ల సంఘభవనం

వైద్య పరీక్షలు.. చికిత్సలు

ఈ సంఘం తరపున అనేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, వరంగల్‌లోని ప్రముఖ ఆస్పత్రులకు చెందిన వైద్యులతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు 48 సార్లు నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.1622 మందికి మోతిబిందు సర్జరీలు, మరో 50 మందికి కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు, ఎనిమిది మందికి ఓపెన్ హార్ట్ సర్జరీలు, నలుగురికి హార్ట్ స్టంట్ వేయించారు. పలువురికి మోకాళ్ల చిప్పల మార్పు, జాయింట్ రిప్లేస్‌మెంట్ చేయించారు.

పెన్షనర్లకు అండగా...

నిర్మల్ ఎస్టీవో పరిధిలో 2592 మంది పెన్షనర్లు ఉన్నారు. ఇందులో సుమారు 1200 మంది ఫ్యామిలీ పెన్షనర్లు ఉన్నారు. వీరు ప్రతీ నెల పెన్షన్ కోసం బ్యాంకుకు వెళతారు. అక్కడ వీరికి దరఖాస్తు నింపడంలో ఇబ్బందులు ఎదురుకావడం, అక్కడి సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో మానసిక వేదనకు గురవడం వంటి సంఘటనలు ఎదురయ్యాయి. దీంతో సంఘం ఆధ్వర్యంలో బ్యాంకుల్లో పెన్షన్‌దారులకు వోచర్‌లు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే పెన్షనర్‌లకు వారి కుటుంబసభ్యుల వేధింపులు ఎదురైన సమయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. రెండేళ్లలో 20 నుంచి 25 కేసులు పరిష్కరించారు. అలాగే ఆధ్యాత్మిక యాత్రలు నిర్వహిస్తున్నారు. మానసిక ఉల్లాసం కోసం సంఘ భవనంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, ముషాయిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

సామాజిక సేవలోనూ...



సామాజిక సేవలోనూ యువతతో పోటీ పడుతున్నారు. వయసుతో పాటు మనసులోనూ 'పెద్ద'రికాన్ని చాటుతున్నారు. సంఘ సభ్యులు తలా కొంత డబ్బులు పోగు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అనాథ పిల్లలకు దుస్తులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. 56 మంది విశ్రాంత సైనికులను సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరితహారం వంటి కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు.



పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం..



పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు, ఇబ్బందులు ఏర్పడితే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. అలాగే వారి డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంతో పోరాడుతున్నాం.

– ఎంసీ లింగన్న,సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి

అందరి సహకారంతో..



పెన్షనర్ల సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్నాం. అందరి సహకారంతో సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నాం. కష్ట సుఖాలలో అందరు పాలు పంచుకుంటున్నాం.

– నారాయణ స్వామి, సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు

రిటైర్డ్ అయినా.. సేవలోనే..



ఉద్యోగ విమరణ పొందాం. అయినా సేవా కార్యక్రమాలు మాత్రం చేపడుతున్నాం. సంఘం ఆధ్వర్యంలో అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములం అవుతున్నాం.

– సత్తయ్య, సంఘం సంయుక్త కార్యదర్శి

కష్టసుఖాలను పంచుకుంటాం



ఉద్యోగ పదవీ విరమణ చేశాం. సీనియర్ సిటిజన్‌గా మారాం. సంఘం ఆధ్వర్యంలో సభ్యులం అంతా కలిసి మెలిసి సంఘాభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఒకరికొకరం కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నాం.

– అక్తర్, సంఘం కార్యవర్గ సభ్యుడు



ఆశ్రమంలోని వృద్ధులు

వృద్ధులకు 'పెద్ద'దిక్కుగా..

- దాతల సహకారంలో 'శ్రీసాయి' వృద్ధాశ్రమం
- సింగరేణి సైతం చేయూత

నస్పూర్(మంచిర్యాల): మండల కేంద్రంలోని ఆర్ కే–5 కాలనీ బ్యారెక్స్‌లోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమం నిరా దరణకు గురైన వృద్ధులకు అండగా నిలుస్తోంది. సింగరేణి రిటైర్ట్ కార్మికుల ఆలోచన, సేవా ధృక్ప దం నుంచి 2013 జనవరి 13న ఈ వృద్ధాశ్రమం ఏర్పడింది. అందరూ ఉన్నా పట్టించుకోక రోడ్డున పడ్డ వృద్ధులను చూసి చలించి వారిని ఆదుకోవడం కోసం రిటైర్డ్ కార్మికసంఘం అధ్యక్షుడు లక్కర్సు ఆగయ్య, కార్యదర్శులు సుద్దాల ప్రసాద్, మహ్మద్ జమాల్ ముందుకొచ్చారు. శ్రీసాయి వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి దాతల సహకారంతో కొనసాగిస్తున్నారు. ఈ ఆశ్రమ ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్యం నాలుగు క్వార్టర్లను కేటాయించి సహకరించింది. కన్న బిడ్డలకు భారమై, ఇంటినుంచి గెంటి వేయబడ్డ వృద్ధులను చేరదీసి వారి బాగోగులు చూస్తూ అండగా నిలుస్తోంది. వృద్ధాశ్రమంలో చేరిన వారి నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా స్వచ్ఛందంగా ఆశ్రయం కల్పిస్తున్నారు. నిర్వహణ కోసం దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నస్పూర్ వారసంత కూరగాయల వ్యాపారులు జీవితకాలం కూరగాయలు, బట్టల వ్యాపారి పత్తి గట్టయ్య ఏడాదికి రూ.36వేలు, తాళ్లపల్లి ఎంపీటీసీ బండారి సుధాకర్ ఏడాదికి రూ.15వేలు, వివిధ సంస్థలు, వ్యాపారులు, నాయకులు జీవితకాలం దాతలుగా ఉంటూ ఆశ్రమాన్ని కొనసాగిస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 2015 జనవరి 15న ఆశ్రమానికి ఉత్తమ సేవా సంస్థ అవార్డును రాష్ట్ర సర్కారు అందజేసింది. ప్రస్తుతం ఆశ్రమంలో 15మంది మహిళలు, ఐదుగురు పురుషులు ఉంటున్నారు. వారికి భోజనం, వసతి, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. దాతలు వారి పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలు, పెద్దల జ్ఞాపకార్థం ఆశ్రమంలో అన్నదానాలు, విరాళాలు అందజేస్తూ వృద్ధులకు అండగా నిలుస్తున్నారు. ఏడుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సొసైటీ ప్రస్తుతం వివిధ రంగాలకు చెందిన 42మంది కమిటీ సభ్యులతో కొనసాగుతోంది.


సీసీసీలోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమం

అందరూ ఉన్నా అనాథనైనా..



కొడుకులు ఉన్నా వృద్ధాప్యంలో పట్టించుకోకపోవడంతో అనాథనయ్యా. కన్నకొడుకులు, కోడళ్లు ఇంటి నుంచి గెంటి వేయడంతో ఆశ్రమం నాకు అండగా నిలిచింది. మాదారం గనిలో ఫిట్టర్‌గా పనిచేసి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేశా. పెద్ద కొడుకు మూడేళ్లు సింగరేణి ఉద్యోగం చేసి వదిలిపెట్టి కూలిపనికి వెళ్తున్నాడు. చిన్న కొడుకు క్యాటరింగ్ పనిచేస్తున్నడు. కొడుకులు, కోడళ్లు ఆదరించకుండా గెంటేయడంతో భిక్షం అడుకోవడం ఇష్టంలేక ఆశ్రమంలో చేరాను. ఆశ్రమ నిర్వాహకులు తండ్రిగా ఆదరిస్తూ బాగోగులు చూస్తున్నారు. నాలాంటి పరిస్థితి ఏతల్లిదండ్రులకు రావద్దని భగవంతుడిని కోరుకుంటున్నా.

– బండారి వెంకటి

దాతలు అండగా నిలవాలి



ఆశ్రమానికి దాతలు అండగా నిలించి వృద్ధులను ఆదుకోవాలి. కన్నకొడుకులు ఉండి తల్లిదండ్రులను అనాథలుగా వదిలివేసిన వారిని చూసి ఆదుకునేందుకు ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశాం. దిక్కులేని వారికి ఆసరా కల్పించడమే మా లక్ష్యం. దాతల సహకారంతో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇంటిని మరిపించేలా వృద్ధాప్యంలో మనసికంగా కుంగిపోకుండా ఉండేందుకు వృద్ధులకు ఆదరిస్తున్నాం. ప్రభుత్వం, మానవతావాదులు సహకారం అందించాలని కోరుతున్నాం.

– మహ్మద్ జమాల్, శ్రీసాయి వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు

ఆశ్రమం ఆసరాగా నిలిచింది..



భర్త, కొడుకు ఇంటి నుంచి పంపించడంతో అనాథగా వృద్ధాశ్రమంలో చేరాను. రెండేళ్లుగా ఆశ్రమం నాకు అండగా ఉంటుంది. కొడుకు, భర్త కనీసం నన్ను చూడడానికి సైతం రావడం లేదు. కొడుకు సరిగా చూసుకోవడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాను. పోలీసులు పట్టించుకోకపోవడంతో కొడుకుకు భయపడి భర్త ఇంటి నుంచి బయటకు రాలేక నన్ను అనాథను చేశారు. నేనే వచ్చి ఆశ్రమంలో చేరాను. ఆశ్రమంలో బాగాచూసుకుంటున్నారు.

– కొండ రమణమ్మ



నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేస్తారు. మంచి తల్లిదండ్రులుగా పేరు సాధిస్తారు.. బిడ్డల మీద పంచ ప్రాణాలు పెట్టేస్తారు.. ఇంత కష్టపడి పెంచినందుకు జీవితపు చరమాంకంలో నులక మంచం, డొక్కు చెంబు, సత్తుపల్లెం. ఇంతకన్నా గొప్పగా ఏం మిగలవు.. మరీ మాట్లాడితే వృద్ధాశ్రమాల పాలుజేస్తారు. జన్మనిచ్చినందుకు ఇదేనా ప్రతిఫలం. అలాంటి పండుటాకులను ఎవరిని పలకరించినా ప్రతీ ఒక్కరి ముఖంలో ఇవే ప్రశ్నలు తాండవిస్తాయి.

మలిసంధ్యల

ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు

తలమడుగు(ఆదిలాబాద్): మండలంలోని లింగి గ్రామస్తులు శ్రీ షిర్డీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 2008 నుంచి వృద్ధుల ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రారంభంలో సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో వృద్ధులు రావడానికి ఆసక్తి చూపలేదు. 2010లో వృద్ధాశ్రమానికి పక్కా భవనాలు నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఆదిలాబాద్ చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా పక్కనే ఉన్న మహారాష్ట్రలోని మహోర్, నాందేడ్, కిన్వట్ ప్రాంతాల నుంచి వృద్ధులు వచ్చి చేరుతున్నారు. 2008లో ఆరుగురితో ప్రారంభమైన ఆశ్రమంలో ప్రస్తుతం 42 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతుండటం విశేషం.

- లింగి గ్రామస్తుల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ
- 2008లో ఆరుగురితో ప్రారంభం.. నేడు 42

అంకురార్పణ ఇలా..

తలమడుగు మండలంలోని మారుముల గ్రామం లింగి. అభివృద్ధిలో వెనుకబాటుకు గురైన గ్రామమది. గతంలో గ్రామస్తుల్లో ఐక్యత లేకపోవడం వల్ల తరచూ గొడవలు పడుతుండేవారు. 2005లో గ్రామస్తులు ఇంటికి కొంత చొప్పున చందాలు వేసుకొని శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. డబ్బులు సరిపోకపోవడంతో నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఆ తరుణంలో గ్రామానికి వలస వచ్చి, అనంతరం ఉద్యోగం రావడంతో వెళ్లిపోయిన డి.అశోక్‌కుమార్ ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం

చేశారు. దీ
సంఘటనత
మత్యంగా
చేసుకోవచ్చ
ఏర్పాటు చే
కుంటలను
గా నిలువా
కొల్పారు.
(పాఠశాల)
శ్రమం) నిన
హిస్తూ ము

'సెడ్స్'.. నీడలో

50 మందికి ఆశ్రమం

ఆదిలాబాద్‌రూరల్: మావల గ్రామ పంచాయతీ పరిధిలోని సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2006–07 సంవత్సరంలో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఐదుగురు వృద్ధులు ఉండగా ప్రస్తుతం ఈ సంఖ్య 50కి చేరింది. కుమారులు ఉన్నా పట్టించుకోకపోవడంతో పలువురు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అలాంటి వారి బాధలు వారి మాటల్లోనే...


ఆశ్రమంలో భోజనం చేస్తున్న వృద్ధులు

కాన్పు

నాది నిర్మల్ జిల
లేకపోవడంతో
వారి పెళ్లి కూడా
ఆలనపాలన కు
ఉన్న రూ.70వే
నాకు కీళ్ల నొప్ప
కాకపోవడంతో
వులు వృద్ధాశ్రమ
ఇక్కడే ఉంటున
ఒకసారి మా ఉ

ఓ.. అండ..



2017 | 8&9

...ం నిర్వహణ
...2 మందికి ఆశ్రయం

...తో ఆలయ పనులు పూర్తి చేశారు. ఈ
...తో గ్రామస్తుల్లో ఆలోచన మొదలైంది. ఐక
...ఉంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి
...ని భావించారు. అలా గుడి తర్వాత బడిని
...సుకున్నారు. పంటలకు సాగునీటి కోసం
... నిర్మించుకున్నారు. అనంతరం వృద్ధులకు అండ
...లనే ఆశయంతో వృద్ధాశ్రమాన్ని నెల
...అప్పటినుంచి గుడి(ఆలయం), బడి
..., తడి(సాగునీరు), ఒడి(వృద్ధా
...వాదంతో సేవా కార్యక్రమాలు నిర్వ
...ందుకు సాగుతున్నారు.



లింగి గ్రామంలోని వృద్ధాశ్రమం

ఏడుగురితో కమిటీ...

గ్రామానికి చెందిన డి.అశోక్‌కుమార్, తోట శివ్వన్న, మంగళి గంగయ్య, చెవ్వ గంగయ్య, గుకుంటి ఆశోక్, బుషప్ బాపన్న, గంగరాంలతో ఓ కమిటీని ఏర్పాటు చేసి వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామస్తుల సేవాభావం గురించి తెలుసుకున్న పలువురు మానవతావాదులు ఇక్కడికి వచ్చి తమవంతు సాయం అందజేస్తున్నారు. ఆశ్రమానికి అవసరమైన బియ్యం, పప్పులు ఇతర వస్తువులు ఇస్తున్నారు. జిల్లాకేంద్రంలో పలు దుకాణాల్లో చందాబాక్స్‌లు పెట్టి విరాళాలు సేకరిస్తున్నారు. వృద్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందిస్తూ.. వారి బాగోగులు చూసుకుంటున్నారు.

...లేదు

...ల్లా బిరవెల్లి గ్రామం. నాకు పిల్లలు
...అన్న బిడ్డను దత్తత తీసుకున్నా.
... చేశా. వారికి పిల్లలు పుట్టాక వారి
...డా చూసుకున్నా. వారికి నా వద్ద
...లు ఇచ్చి ఇళ్లు కూడా కట్టిచ్చిన.
...ల బాధ ఉంది. నాతో పని చేత
...అన్నం పెట్టడం మానేసి నా బంధు
...ంలో చేర్చారు. నాలుగేండ్ల నుంచి
.... పింఛన్ కోసం రెండు నెలలకు
...రికి వెళ్తా.

– రాజవ్వ



పిల్లలు లేరు



నా సొంతూరు తాంసి మండలం కప్పర్ల గ్రామం. కొన్నేళ్ల కిందట నా భర్త చనిపోయిండు. నాకు ఒక కొడుకు ఉండే. వాడి పెళ్లి చేశాను. ఇంట్లో సరిగా చూసుకోకపోవడంతో ఏడాది కింద ఇక్కడ చేరాను. నా కొడుకు ఆరు నెలల కిందట కరెంట్ షాక్‌తోటి చనిపోయిండు. నాకున్న మూడెకరాలు ప్రస్తుతం కోడలు ఇతరులకు కౌలుకిచ్చి ఆ కౌలు తనే తీసుకుంటంది. నేను ఈడ ఉంటూ బతుకుతున్నా. ఇక్కడ నన్ను మంచిగా చూసుకుంటండ్రు.

– బత్తుల లక్ష్మి

మలిదశలో మడమతిప్పని పోరు



ధర్నా చేస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికులు(ఫైల్)

బెల్లంపల్లి: మృత్యు గుహల్లాంటి బొగ్గు బావుల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కార్మికులు జీవిత చరమాంకంలోనూ పోరు సల్పుతున్నారు. శేషజీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన రిటైర్డు కార్మికులు తమ సమస్యల పరిష్కారంలో పోరాటాలు చేస్తున్నారు. చాలీచాలని పింఛన్ డబ్బులు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచాలని పోరు బాటను ఎంచుకున్నారు. బెల్లంపల్లి కేంద్రంగా తెలంగాణ సింగరేణి రిటైర్డు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులు సంఘటితంగా ఏర్పడ్డారు. ప్రతినెల సింగరేణి కంపెనీ చెల్లిస్తున్న పింఛన్ సరిపోకపోవడంతో రోడ్డు కెక్కుతున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు ,నిరసన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. పదో వేజ్‌బోర్డు చర్చల్లో రిటైర్డు కార్మికుల పింఛన్ పెంపుదలపై కోలిండియా యాజమాన్యతో చర్చించి, ఒప్పించాలని ఒత్తిళ్లు తేవడానికి జాతీయ కార్మిక సంఘాల కార్యాలయాల ముందు బైటాయించి ఆందోళనలు చేస్తున్నారు. బెల్లంపల్లిలో ఉన్న వందలాది మంది రిటైర్డు కార్మికులు సదరు సంఘం ఆధ్వర్యంలో విధిగా ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలపై చర్చిస్తున్నారు. ఇంటి సమస్యలు, కష్టసుఖాలను చర్చించి ఒకరినొకరు ఓదార్చుకుంటున్నారు. పింఛన్ పెంపుదల కోసం వృద్ధులు సాగిస్తున్న ఆందోళనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.

వయోవృద్ధులకు ఓ సంఘం..

ఆదిలాబాద్‌రూరల్: వయోవృద్ధుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో 2009లో తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య సంఘాన్ని 30 మందితో ఏర్పాటు చేశారు. వీరికి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఒక గది కేటాయించారు. ఇక్కడ రోజూ వయోవృద్ధులు కలుసుకుంటారు. వారి ఆరోగ్య, ఇతర సమస్యలపై చర్చించుకుంటారు. సమాఖ్యలో సభ్యత్వం కోసం తెల్లకార్డున్నవారు రూ.110, పింక్‌కార్డున్నవారు రూ.210 చెల్లించాలి. సభ్యత్వం ద్వారా వచ్చిన మొత్తాన్ని సంక్షేమంతో పాటు సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తారు.

సమస్యలుంటే అధికారుల దృష్టికి..



వయోవృద్ధులకు ఎలాంటి సమస్యలున్నా కౌన్సెలింగ్ నిర్వహిస్తాం. అప్పటికీ పరిష్కా రం కాకుంటే కాకపోతే కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రస్తుతం రైలులో 58 ఏళ్ల నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్ల దాటిన పురుషులకు 40 శాతం రాయితీ ఇస్తున్నారు. బస్సుల్లో సైతం రాయితీ ఇవ్వాలనే డిమాండ్ ఉంది.

–డాక్టర్ సుధాకర్, తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య, జిల్లా అధ్యక్షుడు

ఆరోగ్యం జాగ్రత్త..!



డాక్టర్ సుమలత, వైద్యనిపుణురాలు

ఆదిలాబాద్‌అర్బన్: సీనియర్ సిటిజన్‌లకు బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు తరుచూ వస్తుంటాయి. ప్రధానంగా వీటిని అదుపులో ఉంచుకోవాలి. ఒక్కో సమయంలో కింద జారిపడిన కూడా ఎముకలు విరిగే అవకాశాలు ఉన్నాయి. వయస్సు పైబడిన కొద్ది కిడ్నీ సమస్యలు రావడం, నడక తగ్గుముఖం, కంటిచూపు మందగించడం, వినికిడి శక్తిని కోల్పోవడం లాంటివి జరుగుతాయి. దీంతో ఆకలి కూడా పుట్టదు. ఆ వయస్సులో వారు ఎక్కువగా నీరు తీసుకోలేరు. అందుకే ఏ వ్యాధి వచ్చినా అంతతొందరగా నయం కాదు. ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడితే వ్యాధులను నయం చేసే అవకాశాలు ఉన్నాయి.

ఇలా చేయడం బెటర్..

వృద్ధాప్యంలో ఉన్న వారు ఉత్సాహంగా ఉండే విధంగా చూడాలి. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత మార్నింగ్ వాక్‌కు వెళ్లడం, యోగా చేయడం, తాగు నీటిని ఎక్కువగా తీసుకోవడం, ఉద్యావనాల్లో, కొత్త ప్రదేశాలకు వెళ్లి ఎక్కువ సేపు గడపడం లాంటి చేస్తుండాలి. దీంతో సాధారణంగా ఉన్న వ్యాధులు కంట్రోల్‌లో ఉండడంతో పాటు ఇతర వ్యాధులు రాకుండా ఉంటాయి. కుటుంబ సభ్యులు సైతం సీనియర్ సిటిజన్లను బాధ పెట్టకుండా, వారిపట్ల ఆత్మీయంగా వ్యవహరిస్తుండాలి.



కన్న కొడుకులా ఓ అవ్వ కడుపు నింపుతున్న కల్వరి యువశక్తి నిర్వాహకుడు కుమార్

కన్నవారి గుండెలపై తన్ని..

పండుటాకులను అనాథలుగా మారుస్తున్న తనయులు

అక్కున చేర్చుకుంటున్న 'కల్వరి'



అనాథలతో కల్వరి యువశక్తి నిర్వాహకుడు కుమార్ (సర్కిల్‌లో)

అనాథ వృద్ధులకు ఆత్మీయ తండ్రిగా..

ఇంట్లోంచి వెళ్లగొట్టిన, ఏ తోడు లేని వృద్ధులకు ఆత్మీయ తండ్రిగా అండగా నిలుస్తున్నాడు కల్వరి యువశక్తి నిర్వాహకులు ములుకల కుమార్. 2015లో కల్వరి యువ శక్తి అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సుమారు వందమందికి ఆశ్రయమిచ్చారు. దాతల సహకారంతో ఈ ఆశ్రమాన్ని నడుతుపుతున్నానని, దిక్కులేని వారికి అండగా ఉంటున్నామని చెబుతున్నారు నిర్వాహకులు.

మంచిర్యాలక్రైం: 'చిన్న తనంలో కారు జారి కింద పడితే మా గుండె లకత్తుకున్నాం.. అలాంటిది పెద్దయ్యాక ఇప్పుడు వాళ్లే మా గుండెల మీద తన్నుతున్నరు.. గోరు ముద్దలు తినిపించిన మాకు.. ఓ ముద్ద అన్నం పెట్టేందుకు వెనుకాడుతున్నరు.. కాటికి కాలుచాచిన వేళ కాదు పొమ్మంటున్నరు.. అందరూ ఉన్నా అనాథగా మార్చుతున్నరు.. ఇదీ ప్రస్తుతం మలిదశలో పండుటాకుల ఆవేదన.

పట్టని అధికారులు...

తనయుల నిరాదరణకు గురైన తల్లిదండ్రులు చేసేది లేక ఠాణాలను ఆశ్రయిస్తున్నారు. అయితే వీరి విషయంలో సంబంధిత అధికారులు నామమాత్రంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. మరికొందరు పిల్లలపై ఉన్న మమకారంతో సమస్యలు ఉన్నా కుటుంబ ప్రతిష్ట ఎక్కడ దెబ్బతింటుందేమోనన్న భావనతో బయటకు చెప్పుకోలేక కాలం వెల్లదీస్తున్నారు. ఇలాంటి కేసుల విషయంలో అధికారులు గట్టిగా వ్యవహరించాలి. బాధితులకు సత్వర న్యాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అమలుకు నోచని చట్టాలు

వృద్ధుల సంక్షేమం, రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులు, చట్టాలను రూపొందించినా వాటి అమలు మాత్రం అంతంతే. తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత తప్పక వారి పిల్లలపై ఉంటుంది. ఈ మేరకు ప్రభుత్వం 2006లో వృద్ధుల చట్టాన్ని ప్రవేశపెట్టింది. అయినా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.

పింఛన్ బుక్ గుంజుకోని వెళ్లగొట్టిండ్రు..



ఈ చిత్రంలో కనిపిస్తున్న అవ్వ పేరు ముక్కెర లక్ష్మి. ఈమెది కొటాల మండలం అనకోడ గ్రామం. భర్త పోచమల్లు 30 ఏళ్ల క్రితం చనిపోయిండు. ఆ సమయంలో నలుగురు కూతుర్లు చిన్నోళ్లు. అక్కడేం ఆస్తులు లేకపోవడంతో లక్ష్మి తన కూతుళ్లను వెంట బెట్టుకొని తల్లిగారి ఊరైన మందమర్రికి వచ్చింది. మార్కెట్‌లో కూరగాయలమ్మి బిడ్డలను చదివించి పెళ్లి చేసింది. కొద్ది రోజుల తర్వాత లక్ష్మి చేతగాకుండా మారింది. కూతుళ్ల రానియ్యడం లేదు. ఓ కూతురు ఏకంగా లక్ష్మికి రావాల్సిన పింఛన్ బుక్కును సైతం గుంజుకొని ఇంట్లో నుంచి గెంటేసింది. ప్రస్తుతం పెన్షన్ ఆమె తీసుకుంటుంది. ఈ క్రమంలో మందమర్రిలో భిక్షాటన చేస్తుండగా.. పోలీసులు స్పందించి కల్వరి వృద్ధాశ్రమంలో చేర్పించారు.

దాతలు సహకరించాలి..



అనాథలు, అభాగ్యులు ఎంతో మంది దిక్కుతోచక రోడ్లపై అలమటిస్తున్నారు. అలాంటి వారిని ఆదుకోవాలని, వారి కడుపు నింపాలన్నా తపనతో ఈ నా చిన్న ప్రయత్నం. ఓ గదిని అద్దెకు తీసుకొని అందులో అనాథ వయోవృద్ధులు, మతి స్థిమితం లేనివారికి ఆశ్రయం కల్పించా. దాతలు సహకరించాలి.

– ములుకల కుమార్, ఆశ్రమ నిర్వాహకుడు

వృద్ధులకు అండగా చట్టాలు



మంచిర్యాలటౌన్: వృద్ధుల్లో యాభై శాతానికి పైగా వేధింపులకు గురి అవుతున్నట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కుమారులు, కోడళ్లు, ఇతర బంధువుల ధూషణలు, చిత్రహింసల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గ్రహించిన కేంద్ర ప్రభుత్వం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం 'జాతీయ వయోశ్రీ యోజన' పథకంలో భాగంగా 2007లో 'తల్లిదండ్రులు, పెద్దల పోషణ, సంక్షేమ చట్టం' తీసుకొచ్చింది.

వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాల్సిందే..

వృద్ధుల సంక్షేమం, రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులు, చట్టాలను కల్పించింది. వాటి అమలు మాత్రం రాష్ట్రంలో అంతంత మాత్రంగానే ఉంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత వారి పిల్లలదే. ఈ మేరకు ప్రభుత్వం 2005లో వృద్ధుల చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం వృద్ధులకు కనీస భద్రత, రక్షణ, పోషణతో పాటు గౌరవంగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వాస్తవానికి ఇవి కేవలం చట్టంగా చూసేందుకే తప్ప ఆచరణలో మాత్రం కనిపించడం లేదనే భిన్నాభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి అంశాల్లో ఏడాది కాలంలో పెట్టిన కేసులు చాలా తక్కువేనని చెప్పవచ్చు. అధికారులు ఇలాంటి కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తల్లిదండ్రుల సంక్షేమాన్ని విస్మరించిన వారిపై కఠినంగా వ్యవహరించి వృద్ధులకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ ప్రొటెక్షన్స్..

- 1999 జనవరి 13న జాతీయ వృద్ధుల పాలసీని ప్రభుత్వం ఆమోదించింది. సంక్షేమ చర్యలను వేగవంతం చేయడానికి వృద్ధులకు ప్రయోజనం కలిగించడంలో సాధికారత కల్పించడానికి ఏర్పాటు చేశారు.
- అసంఘటిత రంగంలో పనిచేసే వారికి భద్రత కల్పించడానికి పెన్షన్ ఫండ్ ఏర్పాటు.
- ప్రతి 3–4 జిల్లాలకు వృద్ధుల గృహాలు, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు.
- నగరాల లోపల, నగరాల మధ్య ప్రయాణానికి గాలి మరలు, రైలులో 30శాతం ప్రయాణ తగ్గింపు
- పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ మొదలైనవి తక్షణ సెటిల్‌మెంట్.
- ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం
- సెక్షన్ 88–బి, 88–డి మరియు 88–డి డిబి ఆదాయం పన్ను చట్టం ప్రకారం వృద్ధులకు పన్ను తగ్గింపు ఉంది
- లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వృద్ధుల ప్రయోజనం కోసం అనేక పథకాలు అందిస్తోంది. జీవన ధార యోజన, జీవన్ అక్షయ్ యోజన, సీనియర్ సిటిజన్ యూనిట్ యోజన, మెడికల్ ఇన్సూరెన్స్.
- మాజీ ప్రధాని ఎ.బీ వాజ్‌పాయ్ వృద్ధుల ప్రయోజనం కోసం అన్నపూర్ణ యోజన అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో ఉన్నవారికి ప్రతినెల 10 కిలోల బియ్యాన్ని అందిస్తారు.

2007 వృద్ధుల చట్టం ప్రకారం..

వృద్ధుల ఆస్తిని వారసత్వంగా స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై ఇది బిల్లు చేయాలని ప్రతిపాదించింది. వృద్ధుల గృహాల ఏర్పాటుకు, సీనియర్ సిటిజన్స్‌కు మెరుగైన వైద్య సౌకర్యాలు, జిల్లాలో అవసరమైన నిర్వహణ కోసం అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం చట్టం ఉద్దేశం.

- ఒక సీనియర్ పౌరుడు కనీసం 60 ఏళ్ల వయస్సు గలిగి భారతీయుడై ఉండాలి.బిల్లు నిబంధన 5(1) కింద సీనియర్ సిటిజన్స్ లేదా పేరెంట్ బిల్లులో 4వ నిబంధన కింద నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఈ విభాగం కింద దరఖాస్తు చేసుకున్న వారికి విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు నెలసరి భత్యం చెల్లించవలసిందిగా ఆదేశిస్తారు. చట్టం 5 ట్రిబ్యునల్స్‌ను ప్రారంభించిన నాటి నుంచి 6 నెలల వ్యవధిలో ఏర్పాటు చేయాలి. క్లాజ్ 4(1) ప్రకారం.. తల్లిదండ్రులతో సహా సీనియర్ పౌరుడు తనకు చెందిన ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక ఉంటే క్లాజ్ 5 కింద నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- 24వ నిబంధన ప్రకారం సీనియర్ సిటిజన్స్ ఆసుపత్రుల సంరక్షణ లేదా రక్షణను కలిగి ఉన్న ఎవరైనా వారిని పూర్తిగా వదిలిపెట్టినా వారికి మూడు నెలల జైలు లేదా రూ.5వేల జరిమానా ఉంటుంది.

సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ చట్టం..

ఇది 2007లో అమలైంది. ఈ చట్టం ప్రకారం వయోవృద్ధులకు రక్షణతో పాటు, నెలసరి జీవనభృతి అందించడం జరుగుతుంది. దీనికి ఆర్డీవో మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తారు. బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదు చేసుకుంటే వారి కుమారుల వద్ద నుంచి జీవన భృతి కల్పించే అవకాశం ఉంటుంది.

అడప్షన్ మెయింటనెన్స్ చట్టం..

దీనిని 1956లో అమలులోకి తెచ్చారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్ 20 కింద కుమారులు, కూతుళ్లకు సైతం వర్తిస్తుంది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టం..

1973 సెక్షన్ 125 సీఆర్‌పీసీ ప్రకారం కోర్టులో కేసు వేసుకునే అవకాశం ఉంది. బాధితుల కుమారులు, కూతుళ్ల ఆర్థిక స్తోమత బట్టి వారి నుంచి జీవన భృతి కల్పించే విధంగా చట్టాలు చెబుతున్నా యి. డెమోస్టిక్ వాలెంటేన్స్ చట్టం ప్రకారం సైతం కోర్టులో కేసు వేసుకునే వీలుంటుంది.

మానవతా విలువలు కాపాడుకోవాలి



ప్రతి పౌరుడు సమాజంలో మానవతా విలువలను కాపాడుకోవాలి. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత కుమారులు, కుమార్తెలపైనే ఉంది. మన తల్లిదండ్రులు మనల్ని పెంచి పోషించిన విధానం తీరు ఒక్కసారి వారు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు గుర్తు చేసుకోవాలి. ఏదో ఒక రోజు మనం వృద్ధాప్యంలోకి వెళ్లాల్సిందేనని గుర్తుంచుకోవాలి. బాధ్యతగా కాకుండా సామాజిక కోణంలో మానవతా దృక్పథంలో వయోవృద్ధులను చూసుకోవాల్సిన ధర్మం ప్రతీ పౌరుడిపై ఉంది.

–పులి రాయమల్లు , న్యాయవాది మంచిర్యాల

సింగరేణికి వానదెబ్బ


కేసీసీలో డంపింగ్ యార్డు సమీపంలో నిలిపివేసిన డంపర్లు...


జీకేఓసీలో చేరిన వర్షం నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా బయటికి తీస్తున్న సిబ్బంది

ఆరు రోజుల్లో 1.82లక్షల టన్నుల ఉత్పత్తికి అంతరాయం

నిలిచిపోయిన 10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెంజిల్లా): సింగరేణి వ్యాప్తంగా వరుణదేవుడు విజృంభిస్తున్నాడు. గనుల్లోకి భారీగా వర్షపు నీరు నిలిచింది. క్వారీలోని హాల్‌రోడ్లన్నీ బురదమయంగా మారాయి. అధికారులు సిబ్బందితో రోడ్లను చదును చేయిస్తున్నారు. క్వారీల్లో చేరిన నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా బయటికి తీస్తున్నారు. ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 1.82లక్షల టన్నుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. సింగరేణి వ్యాప్తంగా 30 భూగర్భగనులు, 16 ఓపెన్‌కాస్ట్‌లు ఉన్నాయి. అయితే ఈనెల 14వ తేదీనుంచి శనివారం వరకు వర్షం కారణంగా 1,82,069 టన్నుల ఉత్పత్తికి అంతరాయం వాటిల్లింది. ఆరు రోజుల్లో 9.30 లక్షల టన్నుల బొగ్గను ఉత్పత్తి చేయాల్సి ఉండగా.. 7, 48, 031 టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. సింగరేణికి సుమారు రూ. 45.51 కోట్ల నష్టం వాటిల్లినట్లు సింగరేణి గణాంకాలు చెబుతున్నాయి. అలాగే గత ఆరు రోజుల్లో దాదాపు 14 లక్షల క్యుబిక్ మీటర్ల ఓబీ పనులు స్తంభించిపోయాయి. దీంతో ఓసీల్లోని హాల్‌రోడ్లన్నీ బురదమయంగా మారాయి. అంతేకాకుండా ఆర్‌సీహెచ్‌పీల్లో లారీలు ఎక్కడి వక్కేడే నిలిచిపోయాయి.

కొత్తగూడెం రీజియన్‌లో నిలిచిపోయిన 30వేల టన్నుల ఉత్పత్తి

కొత్తగూడెం రీజియన్ పరిధిలోని ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో శనివారం తెల్లవారు జామునుంచి కురుస్తున్న వర్షం కారణంగా 30 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలోని జేవీఆర్ఓసీలో 13వేల టన్నులకు గాను.. 4 వేల టన్నులను మాత్రమే ఉత్పత్తి చేశారు. కొత్తగూడెంలోని 7,500 టన్నుల ఉత్పత్తికి 2,500 టన్నులను మాత్రమే వెలికితీశారు.
మణుగూరులో 16వేల టన్నులకు గాను కేవలం 6 వేల టన్నుల బొగ్గను మాత్రమే ఉత్పత్తి చేశారు. ఇల్లెందు ఏరియాలో 15 టన్నుల ఉత్పత్తికి 9 వేల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. జేవీఆర్ఓసీలో రోజువారీగా జరగాల్సిన 60 వేల క్యుబిక్ మీటర్ల ఓబీకి 10 వేల క్యుబిక్ మీటర్ల పనులు మాత్రమే చేశారు. ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెంలో 50వేల క్యూబిక్ మీటర్ల చొప్పున ఓబీ పనులు జరగాల్సి ఉండగా.. 10వేల చొప్పున మాత్రమే వెలికితీశారు.

21 శాతం పెరిగిన వేతనాలు

- మరో నాలుగు శాతం కోల్‌ఫీల్డ్ అలవెన్స్
- రాంచీ జేబీసీసీఐ సమావేశంలో కుదిరిన ఒప్పందం

గోదావరిఖని (పెద్దపల్లిజిల్లా): దేశవ్యాప్తంగా కోల్‌ఇండియాలోని ఎనిమిది సబ్సిడరీ సంస్థలతో పాటు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సుమారు 3.50 లక్షల మంది కార్మికుల వేతనాల పెరుగుదలకు సంబంధించిన 10వ వేజ్ బోర్డు కొలిక్కి వచ్చింది. ప్రస్తుతం కార్మికుల బేసిక్ వేతనం, డీఏ, వీడీఏపై మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ (ఎంజీబీ)ను 21 శాతం పెంచుతూ గురు, శుక్ర, శనివారాల్లో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో కార్మిక సంఘాలు, పరిశ్రమల యాజమాన్యాల మధ్య ఒప్పందం జరిగింది. దీనితో పాటు స్పెషల్ అలవెన్స్ (కోల్‌ఫీల్డ్స్ అలవెన్స్)ను మరో నాలుగు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో తొమ్మిదవ వేతన ఒప్పందంలో ఒకటో క్యాటగిరి కార్మికుడు ఎంజీబీ కింద రూ.3,519 పొందితే.. 10వ వేజ్ బోర్డులో అదే కేటగిరి కార్మికుడు రూ.5,148 పొందుతాడు. అంటే ఒక్కో కార్మికుడికి రూ.తొమ్మిది వేల నుంచి రూ.15 వేల వరకు లబ్ధి చేకూరనున్నది. ఇదిలా ఉండగా.. ఇతర అలవెన్స్‌లపై చర్చ కొనసాగగా...వాటి వివరాలను తదుపరి జరిగే జేబీసీసీఐ సమావేశంలో వెల్లడించి పూర్తిస్థాయి ఒప్పందం చేసుకోనున్నారు. ఈ చర్చల్లో సింగరేణి నుంచి డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్, పర్సనల్ జీఎం ఆనందరావు, డీజీఎం అనిల్‌కుమార్, కార్మిక సంఘాల నుంచి వేజ్‌బోర్డు సభ్యులు మంద నర్సింహారావు (సీఐటీయూ), వి.సీతారామయ్య (ఏఐటీయూసీ), రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్), లట్టి జగన్‌మోహన్ (బీఎంఎస్) పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం చేసిన జాతీయ సంఘాలు: టీబీజీకేఎస్

దేశవ్యాప్త కార్మికులతో పాటు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు జాతీయ కార్మిక సంఘాలు 50 శాతం వేతనాలు పెంచేలా చేస్తామని చెప్పి 21 శాతానికే పరిమితమై వారికి అన్యాయం చేశాయని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చర్చల నేపథ్యంలో గతంలో ఉన్న 25 శాతం కంటే ఎక్కువగా, కనీసంగా 29 శాతం వేతనాలను పెంచుతామని ప్రకటించి ఆ సంఘాలు చతికిలపడ్డాయన్నారు.

కార్మికుల ఆర్థికసాయం

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెంజిల్లా): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే–5బీలో బదిలీవర్కర్‌గా పనిచేస్తున్న బోది రామకృష్ణ అనే కార్మికుడు ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందారు. అతడి కుటుంబానికి గని అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికుల వద్దనుంచి వసూలు చేసిన రూ.లక్ష చెక్కును శనివారం గని మేనేజర్ శ్రీనాథ్ రామకృష్ణ సోదరుడికి అందజేశారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మనోజ్‌కుమార్,సంక్షేమాధికారి అనిల్‌కుమార్, పిట్ ఇంజనీర్ రాజబాబు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సంగం చందర్, చిలకరాజయ్య, గడప రాజయ్య, ఖాజాహబీబ్ ఉద్దీన్, వివిద కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.


రామకృష్ణ సోదరుడికి చెక్కును అందజేస్తున్న మేనేజర్ శ్రీనాథ్

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

సింగరేణి సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్


మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

మందమర్రి(మంచిర్యాలజిల్లా): బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలను అందించాలన్నదే సంస్థ ఉద్దేశమని సింగరేణి సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. ఇందులో భాగంగానే సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్‌బజార్లను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఆధునికీకరిస్తున్న మందమర్రి సూపర్‌బజార్‌ను శని వారం ఆయన సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. నేడు మార్కెట్లన్నీ కల్తీ అవుతున్నందున సూపర్‌బజార్ల ద్వారా నాణ్యమైనవి అందిస్తామని తెలిపారు. మందమర్రిలోని సూపర్‌బజార్ ఆధునికీకరణకు ఏరియా జీఎం రాఘవులు ఎంతో చొరవ చూపారని చెప్పారు. నిత్యావసర సరుకులతోపాటు గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర హోంనీడ్స్ అందిస్తామన్నారు. సింగరేణి గ్యాస్ పొందుతున్న ప్రతి కార్మికుడు సూపర్‌బజార్‌లో నాణ్యమైన నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలని శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ పువ్వాల శ్రీరాములు, సిబ్బంది కె.శంకరయ్య పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లిజిల్లా): సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి(టీయూబీఈఎస్) కేంద్ర కమిటీ అధ్యక్షుడు కామని రాజేశం డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం పి.కొండయ్యకు శనివారం కూడిన వినతిపత్రాన్ని స్థానిక జీఎం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ.. సింగరేణి పరిశ్రమలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి 14 నెలలు కావస్తున్నా యాజమాన్యం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. సభ్యత్వాలను నిలు ్ వుదల చేయాలని కోరారు. సింగరేణి మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న 600 మంది కా ర్మికులకు పరీక్షలు నిర్వహించి అన్‌ఫిట్, ఫిట్ అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు బత్తుల శంకర్, కన్నం రాజమొగిలి, పరంకు శంశ్రీనివాసచారి పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్

మణుగూరురూరల్(భద్రాద్రికొత్తగూడెంజిల్లా): మణుగూరు ఏరియా సింగరేణి పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్వోటూ సీజీఎం కె.నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఒక వ్యాక్సిన్‌తో రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునన్నారు. అందుకు వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ సీతారామ్, హెచ్ఎం జి.స్వరూపరాణి, ఖమ్మం ఎన్‌సీసీ అధికారి హవల్దార్ పటోలే కాశీనాథ్, ఎన్‌సీసీ అధికారి ఎం.కృష్ణబాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
మయూరి – నిన్నుకోరి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
లై

ఆలయాల్లో శ్రావణ శనివారం సందడి

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో శ్రావణ శనివారం సందడి నెలకొంది. ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి విశ్వనాథ ఆలయం, వెంకటేశ్వర ఆలయం, వాసవి కన్యకపరమేశ్వరి ఆలయం, శనిశ్వేర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రుద్రాభిషేకం, అర్చనలు జరిపారు. కార్యక్రమంలో ఈవో వేణుగోపాల్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



విశ్వనాథ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సాయిబాబా ఆలయంలో..

హమాలీవాడ శ్రీభక్తాంజనేయస్వామి షిర్డీసాయి మందిరం ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హమోమం నిర్వహించారు. బాబా పూల అలంకరణ పూజలు, నవగ్రహ, రుద్రబాబా, మూల మంత్ర హవనం (హోమం), అర్చన, మహ పూర్ణాహుతి, మధ్యాహ్న హరతి కార్యక్రమం నిర్వహించారు. కోలాటాల బృందంతో పల్లకి ఊరేగింపు, నగర సంకీర్తన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దండనాయకుల వంశీకృష్ణశర్మ, సంతోష్‌శర్మ, శ్రీనివాస్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నల్ల శంకర్, లింగాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నేడు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యంవీ పట్వర్ధన్, వామన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించే సమ్మేళనంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు సద్దనపు సదానందం 'నా కవితా ప్రస్తానము' అనే అంశంపై ప్రసంగిస్తారని వెల్లడించారు. సాహితీ మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రకటనలకే ప్రభుత్వ కొలువులు

- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు
- కన్నెపల్లిలో గడపగడపకు కాంగ్రెస్



స్థానికులతో మాట్లాడుతున్న ప్రేంసాగర్‌రావు

దండేపల్లి: తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన సీఎం కేసీఆర్, ఉద్యోగ నియామకాలను పత్రికా ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు విమర్శించారు. మండలంలోని కన్నెపల్లిలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రభుత్వ కొలువులపై పెట్టుకున్న ఆశలు సన్నగిల్లుతున్నాయని పేర్కొన్నారు. నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించారు. గ్రామానికి చెందిన బొట్ల స్వామికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గూడెం పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు త్రిమూర్తి, కృష్ణ, సత్యనారాయణ, శంకరయ్య, శ్రీనివాస్, స్థానిక నాయకులు కిషన్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారంలో భారీ వర్షం



వర్షపు నీటిలో మునిగిన టేలలు

జన్నారం: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంకాలం వరకూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో డ్రైయినేజీలు పొంగి పొర్లాయి. వాగులు ఉప్పొంగాయి. మండల కేంద్రం పొన్కల్ పట్టణంలో సినిమాహాలు రోడ్డులో వరద నీరు చేరి హోటళ్లు, తాత్కాలిక చికెన్ సెటర్ టేలలు మునిగిపోయాయి. ప్రధాన రహదారిపై వరదనీరు చేరింది. జన్నారం, కలమడుగు, మురిమడుగు వాగులు పొంగాయి.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



నస్పూర్: కేక్ కట్ చేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు



లక్సెట్టిపేట: కేక్ కట్ చేస్తున్న ఎస్సై సమ్మయ్య

దండేపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. దండేపల్లి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాళ్లపేట సమీపంలోని అనాథ ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి నోట్ బుక్‌లు అందజేశారు. ఇటీవల ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా అవార్డు అందుకున్న గోలి తిరుపతిని సన్మానించారు. అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

నస్పూర్: సీసీసీ, శ్రీరాంపూర్ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మంచిర్యాలలోని రెడ్‌క్రాస్ సొసైటీ అనాథ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేశారు. ఆశ్రమానికి నెలరోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సీసీసీ, శ్రీరాంపూర్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నల్ల రమేశ్, కార్యదర్శులు భైరం ప్రభాకర్, తిరుపతి, కోశాధికారి మహేష్, టి.రమేశ్, సలహాదారులు రాజు, సుదర్శన్, టీఎస్ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సివిల్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఐబీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై సమ్మయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనీష్‌బాబు, ఉపాధ్యక్షుడు కిరణ్, నాగరాజు, మల్లేష్, సభ్యులు పాల్గొన్నారు.

అర్ధచతుర్మాస్య గీతా హవనయజ్ఞం



యజ్ఞం నిర్వహిస్తున్న గీతా సత్సంగం భక్తులు

నస్పూర్: శ్రీమద్భగవద్గీత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కృష్ణాకాలనీ శివాలయం ప్రాగణం శ్రీగీతా ప్రశాంతి నిలయంలో శనివారం గీత హవనయజ్ఞం నిర్వహించారు. శ్రీకృష్ణభగవానుని పూజ, అభిషేకం, అర్చనలు, కళశపూజ, గణపతి, గౌరీ పూజలు చేశారు. భగవద్గీత పారాయణం, 4వ ద్వాదశ గీతా హవనయజ్ఞం నిర్వహించారు. గీతాసత్సంగం సభ్యులు, దంపతులు హోమంలో పాల్గొన్నారు. గురూజీలు జేపీ.విఠల్, దాసరి రాజేశం అర్ధ చతుర్మాస్య ప్రాధాన్యతను వివరిస్తూ ప్రవచనాలు చేశారు. సొసైటీ సభ్యులు రమేశ్, సారంగపాణి, ప్రసాద్, స్వర్ణకుమారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నివాళులు..



సంతాపం తెలుపుతున్న రిటైర్డ్ జస్టిస్ చంద్రయ్య, దుర్గం చిన్నయ్య తదితరులు

జన్నారం: మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది రత్నం రాజేశ్ తండ్రి నాగయ్య మృతి పట్ల శనివారం పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్‌లో హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రయ్య, ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పలువురు న్యాయవాదులు నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇందన్‌పల్లిలో ఫీల్డ్ డైరెక్టర్ విచారణ

జన్నారం: ఇటీవల పెద్ద ఎత్తున కలప పట్టుబడుతుండడం పట్ల శనివారం టైగర్‌ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ శరవణన్ ఇందన్‌పల్లి రేంజ్‌లో విచారణ చేపట్టారు. రేంజ్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. స్మగ్లింగ్ జరుగడానికి గల కారణాలు, ఎక్కడి నుంచి కలప వచ్చింది అనే అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఇప్పటికే గుర్తించిన స్మగ్లర్లను మరో మూడు రోజుల్లో అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు అటవీశాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఎఫ్‌డీపీటీ వెంట జిల్లా అటవీ సంరక్షణ అధికారి ప్రభాకర్, రేంజ్ అధికారి దాముక రాజరావ్, సిబ్బంది ఉన్నారు.

ఐఎఫ్‌టీయూ నూతన కమిటీ ఎన్నిక

మంచిర్యాలక్రైం: భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) పట్టణ నూతన కమిటీని శనివారం స్థానిక మార్క్స్ భవన్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాచెర్ల సదానందం, ఉపాధ్యక్షుడిగా మాదగాని రాములు, రమేశ్, ప్రధానకార్యదర్శిగా అన్వేష్, సహాయ కార్యదర్శిగా ఆవునూరి లింగయ్య, కోశాధికారిగా రాజుతో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు జాడి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

జన్నారం: మండలంలోని రూప్‌నాయక్ తండా, రేండ్లగూడ గ్రామాల్లో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్సై రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి గుడుంబా కాచే పాత్రలు, భూమిలో పాతిపెట్టిన బెల్లం పానకం కుండలు ధ్వంసం చేశారు. 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా కాస్తున్న లావుడ్యా స్వామి, బుక్య రాజన్న, బుక్య లలితను తహసీల్దార్ మనోహర్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. మరోసారి గుడుంబా కాస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్ ఫిట్ కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: ఆర్కే న్యూటెక్ గని హెచ్‌ఎంఎస్ నూతన ఫిట్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిట్ సెక్రెటరీగా కె.అశోక్‌రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా బటూరి శ్రీనివాస్, గని ఇన్‌చార్జిగా తిప్పని మల్లయ్య, అడ్వైజర్‌గా జె.బుచ్చయ్య, షిఫ్ట్ ఇన్‌చార్జిలుగా ఇందూర్, కుమారస్వామి, బుచ్చిలింగం, రాజనర్సు, అశోక్, కోశాధికారిగా లచ్చన్నతో పాటు మొత్తం 33 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రీజియన్ కార్యదర్శి జీవన్‌జోయల్, బ్రాంచీ సెక్రెటరీ తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌనీ
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానన కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్టుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
1) చిదంబర స్టేడియం
2) చినస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these




IBPS RRB Special
Quantitative Aptitude

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
25% ⇒ $\frac{1}{4} \times 1106 = 277$
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***


20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జీవి



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది




గుర్తించండి



పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి




గంగమ్మతల్లికి పూజలు చేస్తున్న మహిళలు..


శనీశ్వరాలయంలో భక్తుల పూజలు

ఘనంగా శనిత్రయోదశి వేడుకలు

దండేపల్లి(మంచిర్యాల): మండలంలోని గూడెం గోదావరి ఒడ్డున గల శనేశ్వరాలయంలో శనివారం శనిత్రయోదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనిదోశం గల వారంతా ఉదయాన్నే ఆలయానికి చేరుకున్నారు. గోదావరి నదిలో స్నానాలు అచరించి శనీశ్వరునికి నువ్వులనూనెతో అభిషేకాలు చేశారు. దీంతో ఆలయం వద్ద భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక పూజారి భానుతేజస్వామి పాల్గొన్నారు. అలాగే గోదావరి తీరంలో భక్తుల సందడి కనిపించింది. వర్షం కురుస్తున్నప్పటికీ లెక్క చేయకుండా భక్తులు తరలివచ్చి నదిలో స్నానాలు చేశారు. మహిళలు గంగమ్మతల్లికి పూజలు నిర్వహించారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్


మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

మంచిర్యాలక్రైం: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. పిల్లల పెంపకం, మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతంపై మంచిర్యాలలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మట్లాడారు. మత్స్యసంపద ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. మత్స్యకారులు దళారులను ఆశ్రయించకుండా సొంతంగా మార్కెటింగ్ చేసుకోవాలన్నారు. ఇందుకు అవసమైన సదుపాయాలు సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో మత్యసంపద అభివృద్ధికి రూ.22కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించామన్నారు. చేపలను అమ్ముకునేందుకు మత్స్యకారులకు రాయితీపై ద్విచక్రవాహనాలు, ఆటోలు, జీపులు అందజేయడంతో పాటు వంద మంది లబ్దిదారుల ఎంపిక చేయడం జరిగిందన్నారు. నీల్వాయి, గొల్లవాగు, రాళ్లవాగులో ఉన్న మత్స్యసంపదపై వెయ్యి కుటుంబాలు, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలతో మరో వెయ్యి కుటుంబాలకు పైగా జీవనోపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ రాచకొండ ఆశలత, సంఘం డైరెక్టర్లు, మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు
ఐక్యంగా ఉద్యమించాలి


మాట్లాడుతున్న ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ

నస్పూర్(మంచిర్యాల): కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణ అన్నారు. శనివారం నస్పూర్ మండలంలోని సీసీసీలో గల మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఇఫ్టూ రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఇఫ్టూ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 40 కోట్ల కార్మికుల్లో 5కోట్ల మంది కార్మికులకు మాత్రమే సామాజిక భద్రత, చట్టాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. మిగతా 35 కోట్ల మంది కార్మికులకు కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, బోనస్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్, బి.సంపత్‌కుమార్, ఎస్ఎల్.పద్మ, రాష్ట్ర కార్యదర్శులు కె.రాజన్న, జి.రామయ్య, ఆర్.జనార్దన్, సహాయ కార్యదర్శి పి.రంగారావు, కోశాధికారి వెంకటేష్, కమిటీ సభ్యులు చాంద్‌పాషా, వివిధ జిల్లాలకు చెందిన ఇఫ్టూ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

జన్నారం(ఖానాపూర్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థుల బతుకులు బాగుపడుతాయని మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు విద్యార్థుల సమస్యలను పక్కన పెట్టి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని అటవీశాఖ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ సమావేశానికి ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఉందని, వాటిని విడుదల చేయడానికి ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై నిరసనలు వ్యక్తం చేయాలన్నారు. జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యమని, ఈ విషయంలో కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎన్ఎస్‌యూఐ బలమైన శక్తిగా ఎదగాలన్నారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ కార్యదర్శి మనోహర్‌రావు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల నాయకుడు సురేశ్, కార్యకర్తలు నరేశ్, అఫ్జల్, క్రాంతి, సోహేల్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుదాం


మొక్కలు నాటుతున్న రైల్వే అధికారులు

మంచిర్యాలక్రైం: మన రైల్వేస్టేషన్లను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైల్వే చీఫ్ ఫ్లాటింగ్ మేనేజర్ సాహు అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మంచిర్యాల రైల్వేస్టేషన్లో శనివారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ప్లాట్‌ఫామ్‌లను, రైల్వే క్యాబిన్‌లను, ప్రయాణికులు వేచి ఉండు గదులను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటారు. రైల్వేస్టేషన్ ప్రయాణికులదని, దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవా ల్సిన బాధ్యత ప్రయాణికులదేనని అన్నారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రైల్వే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ జనరల్ మేనేజర్ రామారావు, ఏరియా ఆఫీసర్ అమృతనాథ్, రైల్వే వైద్యాధికారి దీప, మంచిర్యాల స్టేషన్‌మేనేజర్ బాలరాజు, సీనియర్ సెక్షన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆబ్రహాం, రైల్వే పరిశుభ్రత కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాన్కూర్ మిగులు భూములు పంపిణీ చేయాలి

- తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్


మాట్లాడుతున్న రమేశ్

జైపూర్(చెన్నూర్): మండలంలోని ముదిగంట గ్రామ పంచాయతీ పరిధిలో గల కాన్కూర్ మిగులు భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంచు రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాన్కూర్‌లో రెండువేల ఎకరాలకుపైగా మిగులు భూములు ఉన్నాయన్నారు. వాటిని భూమిలేని రైతులకు పంపిణీ చేయకపోవడంతో ప్రజలే భూములను సాగు చేసుకున్నారని తెలిపారు. దీంతో అటవీశాఖ అధికారులు రాత్రికిరాత్రి వచ్చి పంటలను ధ్వంసం చేయడం సరికాదన్నారు. అటవీశాఖ అధికారులు రైతులపై కేసులు పెట్టి వేధించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోశ్, ఉపాధ్యక్షులు జైపాల్‌సింగ్, కాన్కూర్ భూపోరాట సమితి అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రవి, రాజన్న, వెంకటేశం, మధునయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలి

పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి


మాట్లాడుతున్న చెన్నకేశవరెడ్డి

మందమర్రి(చెన్నూర్): ఉద్యోగ, ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్ నిబంధనలు తాత్కాలికంగా కోర్టు ఉత్తర్వులతో నిలిచిపోయినందున, త్వరలోనే దానిని వెకేట్ చేయించి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి డిమాండ్ చేశారు. మందమర్రిలోని మోడల్ స్కూల్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన పీఆర్‌టీయూ జిల్లా స్థాయి కార్యనిర్వాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెల్‌నెస్ సెంటర్లను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. పండిత్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను ఉన్నతీకరించడానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కట్టుబడి పని చేసినప్పుడు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసిన వారం అవుతామని, ఆ దిశగా పీఆర్‌టీయూ సభ్యులు కృషి చేయాలని కోరారు. 2018 జులై 1 నుంచి నూతన పీఆర్‌సీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు అమలు కావాల్సి ఉన్నందున సత్వరమే కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు తిరమల్‌రెడ్డి ఇన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ పత్రిక సంపాదకులు పర్వతి సత్యనారాయణ, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోలి మనోహర్, రాష్ట్ర బాధ్యులు వీరశంకర్, వేణుగోపాల్, జిల్లా బాధ్యులు మొగిలయ్య, జెగ్గం తిరుపతి, లచ్చన్న, మందమర్రి మండల అధ్యక్షుడు అరవింద్ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్సీ): 87908 11433, చెన్నూర్‌రూరల్: 96661 54367, మందమర్రి: 81063 85108, జైపూర్: 85209 45664, రామకృష్ణాపూర్: 99892 36655 భీమారం: 9441166869, కోటపల్లి: 9014415943, మందమర్రి రూరల్: 9949703181

సాక్షి మంచిర్యాల
మన చెన్నూర్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



బీటీ రోడ్డు వేయరూ..



కాంభోజీపేట గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కాంభోజీపేట గ్రామానికి వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు. గ్రామానికి వెళ్లే రోడ్డు మట్టిరోడ్డు కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డు మొత్తం బురదమయంగా మారి నడవలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్‌నంబర్ 8790811433

సదుపాయాలున్నా..!

- అందుబాటులో ఉండని సిబ్బంది
- ప్రజలకు ఇబ్బందులు
- తగ్గిన రోగుల తాకిడి
- పట్టించుకోని అధికారులు

మందమర్రి: 'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న నానుడికి అద్దం పడుతోంది మందమర్రిలోని అర్బన్ హెల్త్ సెంటర్. విశాలమైన స్థలం.. గదులు.. 15 పడక మంచాలు.. అన్ని వ్యాధులకు మందులు ఇక్కడ అందుబాటులో ఉన్నా డాక్టర్లు ఉండరన్న దుష్ప్రచారంతో ఆధునిక ఆసుపత్రి అరకొర వైద్య సేవలకే పరిమితం అవుతోంది.

పట్టణంలోని ఒర్రెగడ్డ ఏరియాలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2002లో దీన్ని ప్రారంభించారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులతో అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. విశాలమైన స్థలంలో 15 పడకల ఆసుపత్రిగా దీన్ని తీర్చిదిద్దారు. తాగునీటి కోసం ప్రత్యేకంగా బోర్ కూడా వేయించారు. మొత్తం 16 మంది పారా మెడికల్ సిబ్బంది, మరో 11 మంది 24 గంటల పాటు వైద్య సేవలు అందించడానికి ఏర్పాట్లు చేశారు. ఇద్దరు డాక్టర్లను ఇందులో నియమించారు. అయినప్పటికీ వైద్య సేవలను పూర్తిగా వినియో



మందమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గించుకోని పరిస్థితి నెలకొంది. కార్మికుల పిల్లలతో పాటు కార్మికేతర కుటుంబాలు, చిరు వ్యాపారులు, రోజువారీ కూలీలు, విశ్రాంత కార్మికులకు ఇదెంతో ఉపయోగం కలిగిస్తోందని భావించారు. కానీ వాస్తవంలోకి వచ్చే సరికి పరిస్థితి భిన్నంగా మారింది.

స్థానికంగా ఉండని సిబ్బంది..

ఒక మూలన ఉన్నట్లుండడమే కాకుండా డాక్టర్లు సక్రమంగా ఉండరన్న అపవాదు ఈ ఆసుపత్రిలో వైద్య సేవల్ని దూరం చేస్తోంది. ఉన్న ఒక్క డాక్టర్‌ను ఇతర కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో ఇతర సిబ్బంది ఉన్నప్పటికీ పేషెంట్లు రాకుండా పోతున్నారు. 16 మంది పారా మెడికల్ సిబ్బందితో పాటు స్టాఫ్‌నర్స్ అందుబాటులో ఉన్నా ప్రజల తాకిడి లేకుం డా పోతోంది.

కమిటీ లేకపోవడం ఓ కారణమే..

పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌కు స్పందన లేకపోవడానికి ఆసుపత్రి కమిటీని నియమించక పోవడం ఒక కారణంగా విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి డీఎంఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో కమిటీని నియమించాలి. డీఎంఅండ్‌హెచ్‌వో, డీపీవో లేదంటే డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దీనికి చైర్మన్‌గా వ్యవహరించాలి. కన్వీనర్‌గా ఆసుపత్రి ఇన్‌చార్జి వైద్యులు ఉంటారు. సభ్యులుగా కాలనీ వ్యక్తి, ఒక ఎన్‌జీవో, ప్రెస్‌క్లబ్ నుంచి ఒకరు, 17 వార్డుల్లోంచి ఒకరు చొప్పున ఈ కమిటీలో సభ్యులుగా తీసుకోవాలి.

అన్ని రకాల మందులున్నా..

అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని రకాల మందులు ఉన్నాయి. పచ్చకామెర్లకు, టీటీ, పోలియో వ్యాక్సిన్ ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా షుగర్, బీపీ, కీళ్ల నొప్పులు, జ్వరం తదితర మందులు కూడా ఉన్నాయి. దమ్ము, ఆయాసం పరీక్షలు జరపడానికి హెల్త్ సెంటర్‌లో ప్రత్యేకగా నెబులైజర్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈసీజీ వసతి కూడా ఉంది. అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

భీమారం: భీమారం మండలంలోని అంకూసాపూర్ శివారులోని పొలాల్లో శనివారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది.అంగడి పోశంకు చెందిన ఎద్దు గొల్లదుబ్బ వద్ద పొలాల వద్దకు మేత కోసం వెళ్లగా అక్కడ 11 కేవీ విద్యుత్ వైరు తెగి పడగా దాన్ని తాకిన ఎద్దు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఇది కాక 20 రోజుల క్రితం ఒక మేక కూడా మరణించిందని దాని అస్తిపంజరం ఆనవాళ్లతో గుర్తించారు. విద్యుత్ షాక్‌కు అనేక పశువులు మృతి చెందుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన ఎద్దు విలువ రూ.40 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

మందమర్రి: బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలను అందించాలన్నదే సంస్థ ఉద్దేశమని సింగరేణి సూపర్‌బజార్ల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. ఇందులో భాగంగానే సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్‌బజార్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఆధునీకరిస్తున్న మందమర్రి సూపర్‌బజార్‌ను శనివారం ఆయన సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ మార్కెట్లో నేటి రోజుల్లో నిత్యావసర సరుకులు కల్తీ అవుతున్నాయని, కార్మికులకు అలాంటి సరుకులు కాకుండా నాణ్యమైనవి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ పువ్వాల శ్రీరాములు, సిబ్బంది కె. శంకరయ్య, జి.ప్రసాదరావు, కేజీఆర్ క్రిష్ణ, లక్ష్మన్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మందమర్రి: పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలని మందమర్రి సీఐ రాంచందర్‌రావు సూచించారు. శనివారం తన కార్యాలయంలో వివిధ మతాలు, పార్టీలకు చెందిన ప్రతినిధులతో కూడిన శాంతికమిటీ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈనెల 25న ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రులతో పాటు బక్రీద్ పండగను సజావుగా జరుపుకోవాలని కోరారు. గణేశ్ మండపాల నిర్వహణ చేసే వారు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. నవరాత్రి మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం లాంటివి చేయరాదన్నారు. కమిటీ సభ్యులు మత సామరస్యం కాపాడే విధంగా అన్ని మతాల వారు కలిసిమెలిసి ఒకరి పండగను మరొకరు గౌరవించుకుంటూ సంతోషాన్ని పంచుకోవాలని చెప్పారు. శాంతికమిటీ సమావేశంలో ఎస్సై ప్రదీప్‌కుమార్, రామకృష్ణాపూర్ ఎస్సై ప్రేం, కమిటీ సభ్యులు అనంతాచార్యులు, బండారి సూరిబాబు, మొయ్య రాంబాబు, టీడీపీ పట్టణా ధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇసాక్, మజీద్‌ఇమామ్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాంచందర్‌రావు

ముదిగుంటలో వరి పంట పరిశీలన

జైపూర్: జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి పంటను శనివారం ఏఈవో ముత్యం తిరుపతి పరిశీలించారు. కొంతమంది రైతులు బోర్ల కింద ఇప్పటికే వరి పంట సాగు చేయగా ప్రస్తుతం వరిలో ఎక్కువగా ఉల్లికోడు తెగులు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఉల్లికోడు తెగులు నివారణ కోసం కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10కిలోలు లేదా కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8కిలోలు లేదా ఫోరెటు 10జీ గుళికలు 5కిలోలు ఒక ఎకరం పొలంలో పలుచగా నీరు ఉంచి చల్లుకోవాలని సూచించారు. యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. సకాలంలో తెగుళ్లను నివారించడం మూలంగా రైతులు ఆశించిన దిగుబడులు వస్తాయని తెలిపారు.



రైతుకు సూచనలు ఇస్తున్న ఏఈవో తిరుపతి

భీమారంలో పశువైద్య శిబిరం



ఇంజక్షన్ వేస్తున్న పశువైద్యాధికారి

భీమారం: పశువైద్య శాఖ ద్వారా భీమారంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం గొర్రెలకు వివిధ రకాల వ్యాధులకు ఇన్‌చార్జి వైద్యుడు సతీశ్ చికిత్స అందించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో వివిధ చోట్లనుంచి వచ్చిన గొర్రెలకు వ్యాధులు రావడం సహజమేనని అన్నారు. అందుకే వాటికి చికిత్స అందించేందుకు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాదవులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గొర్రెలు అస్వస్థకు గురైన వెంటనే సమాచారం అందిస్తే తాము వెంటనే స్పందించి చికిత్స అందిస్తామని అన్నారు. వర్షాకాలంలో గొర్రెలకు వ్యాధులు ఎక్కువగా వస్తాయని చెప్పారు. గొర్రెలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.రోగాల నివారణకు మందులు వేయించాలన్నారు.



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



ఉధృతంగా ప్రవహిస్తున్న సుద్దాల వాగు

చెన్నూర్‌రూరల్: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుద్దాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వాగుపై నిర్మించిన తాత్కాలిక రోడ్డు తెగిపోయింది. దీంతో వాగు అవతలి గ్రామాలైన సుద్దాల, కమ్మరపల్లి, దుబ్బాపల్లి, గంగారం గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోయాయి. మూడు గ్రామాలకు చెందిన ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన చెన్నూర్‌కు రావాల్సిందే.

జేబీసీసీఐ సమావేశాల్లో అంకెలగారడీ

మందమర్రి: రాంచీలో జరుగుతున్న జేబీసీసీఐ సమావేశాల్లో సింగరేణి యాజమాన్య అంకెల గారడీని ప్రదర్శిస్తున్నదని సీఐటీయూ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్ విమర్శించారు. 25 శాతం మేరకు వేతనాలు పెంచేందుకు అంగీకారం జరిగిందన్నారు. 17, 18 తేదీలలో జరగాల్సిన సమావేశాలు వరుసగా మూడో రోజు సైతం సాగుతున్నాయని తెలిపారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 9వ ఒప్పందం సందర్భంగా 25 శాతంతోపాటు మరో 4శాతం ప్రత్యేక అలవెన్సు కింద కలుపుకుని మొత్తం 29 శాతం వేతనాలు పెరిగాయని వివరించారు. జేబీసీసీఐ సమావేశాల్లో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహులు, ఏఐటీయూసీ నుంచి వి.సీతారామయ్య, బీఎంఎస్ నుంచి లక్కిడి జగన్‌మోహన్‌రెడ్డి, హెచ్‌ఎంఎస్ నుంచి రియాజ్ అహ్మద్ పాల్గొన్నట్లు తెలిపారు.

24న ఢిల్లీలో జేబీసీసీఐ సమావేశం

రాంచీలో మూడురోజుల పాటు జరుగుతున్న జేబీసీసీఐ సింగరేణి యాజమాన్యానికి జాతీయ కార్మిక సంఘాలకు పలు డిమాండ్లపై సయోధ్య కుదరనందున ఈనెల 24న ఢిల్లీలో సమావేశం జరిపేందుకు వాయిదా వేశారు.

గ్రామాల్లో విత్తనోత్పత్తిపై శిక్షణ

కోటపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో విత్తనోత్పత్తి శిక్షణ కార్యక్రమాన్ని కొండంపేట గ్రామంలో శనివారం ప్రారంభించారు. కొండంపేట గ్రామంలో ఎంపిక చేసిన రైతులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా విత్తనోత్పత్తిపై అవగాహన కల్పించారు. సబ్సిడీపై లభించిన ఎమ్‌టీం 1010 ఫౌండేషన్ విత్తనాలను రైతులకు అందించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామీణ విత్తనోత్పత్తి కేంద్రాలను సందర్శించినట్లు ఏవో తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో శేఖర్, ఎంపిక చేసిన రైతులు పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్‌లో స్వచ్ఛ పక్వాడ్

జైపూర్: స్వచ్ఛత అనేది ఒకటి రెండ్రోజులు కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్టీపీపీ ఈడీ సంజయ్‌కుమార్‌సూర్ తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో రెండో రోజు శనివారం స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నూతన అతిథి గృహం ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్మికులు అతిథిగృహం చుట్టూ ఉన్నా పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన నిషేధం

మందమర్రి: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనను నిషేధిస్తున్నట్లు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు కార్యాలయం నుంచి పెట్రోల్‌బంక్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి బహిరంగ మల విసర్జనను బంద్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల కలిగే ఇబ్బందులను పిల్లలు తమ తల్లిదండ్రులకు సూచించాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జె.రవీందర్, మున్సిపల్ ఇన్‌చార్జి కొంగల తిరుపతిరెడ్డి, నాయకులు ఆవునూరి పోషం, ఉప్పల క్రిష్ణ, మున్సిపల్ సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ గంగాధర్

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

భీమారం: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫొటోగ్రాఫర్లు శనివారం భీమారం మండలం పోలంపల్లిలోని అనాథాశ్రమంలో పిల్లల మధ్య జరుపుకున్నారు. ఈమేరకు పిల్లలతో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. జైపూర్, భీమారం మండలాలకు చెందిన ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు భీమయ్య, జనరల్ సెక్రటరీ పెండ్రి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ రోజురోజుకి ఫొటోగ్రఫీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఇందులో మల్లేశ్, కిషోర్, రవి, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.



భీమారం: కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

అశోక్, నక్క తిరుపతి, మనోజ్, పసుల వెంకటేశ్, రవి, గణేశ్, ముకుందం పాల్గొన్నారు.

మందమర్రి: మందమర్రి పట్టణంలో ఘనంగా 178వ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో జెండాను ఫొటోగ్రఫీ సంఘం పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్ ఎగురవేశారు. అనంతరం మంచిర్యాలలోని శ్రీసాయి అంధుల పాఠశాల విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం సభ్యులందరు ప్రభుత్వ విప్‌ను కలిశారు. ఫొటోగ్రఫీ సంఘానికి స్థలంతోపాటు భవన నిర్మాణానికి సహకరించాలని విప్ ఓదెలుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం నాయకులు వల్లకొండ కనుకయ్య, కోశాధికారి బద్రి సతీశ్, ఆడెపు

రామకృష్ణాపూర్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని రామకృష్ణాపూర్‌లో ఘనంగా నిర్వహించారు.పట్టణ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు స్థానిక రాజీవ్‌చౌక్ నుంచి స్టేడియం, సూపర్‌బజార్ మీదుగా ఏజోన్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలకల ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గోక శ్రీనివాస్, ఈరవేని రవీందర్, కుమార్, నాగేందర్, శ్రీనివాస్, స్వామి, బద్రి సతీశ్, రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

ఓపెన్ టెన్త్‌కు దరఖాస్తు చేసుకోండి

రామకృష్ణాపూర్: ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు వచ్చేనెల 2 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఓపెన్‌స్కూల్ కో–ఆర్డినేటర్ ఎల్.సుధాకర్ తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో అడ్మిషన్లు పొందే వారు ఏదైనా తరగతి టీసీ, ఆధార్‌కార్డ్, కులం సర్టిఫికెట్లతో స్కూల్‌లో సంప్రదించాలని కోరారు. అలాగే ఇంటర్‌లో అడ్మిషన్ పొందేవారు పదో తరగతి మెమోతో పాటు ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు సహాయ కో–ఆర్డినేటర్ రేని రాజయ్య 9440141328 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మందమర్రి: తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్‌కు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ చెన్నూర్ నియోజక వర్గ కన్వీనర్ మేకల రమేశ్, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేశ్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి రమేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాంటెంకి దుర్గరాజ్, పార్టీ అనుబంధ శక్తి సంఘం కన్వీనర్ పోతునంది రాజేందర్, ఉపాధ్యక్షులు దుర్గం సత్యంబాబు, కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, నాయకులు శివరాత్రి సమ్మయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు గొ ప్ప రాజన్న, కార్యదర్శి నల్లపు రాజలింగు, పట్టణ కార్యదర్శి తాండ్ర నర్సయ్య, అందుగుల రామన్న ఉన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

జైపూర్: జైపూర్ మండలం ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా 9నెలల నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధిపై సమీక్ష

కోటపల్లి: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, హరితహారం, ఉపాధిహామీ, పారిశుధ్యంపై శనివారం ఎంపీడీవో అలీం సర్పంచ్ సల్పాల మధునక్క అధ్యక్షతన గ్రామస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంఈవో జగన్, ఏపీవో వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ముమ్మరంగా వర్షాలు



కోటపల్లి: అల్పపీడన ప్రభావంతో రుతుపవనాలు చురుకుగా మారి కురుస్తున్న వర్షాలతో రైతాంగంలో హర్షాతిరేకాలు కనిపిస్తున్నాయి. మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న ఓ మోస్తారు వర్షాలతో కుంటలు, చెరువుల్లోకి నీరు చేరుతుంది. గురు, శుక్ర వారాల్లో కలిపి సుమారు 3సెం.మీ పైగా వర్షపాతం నమోదు కావడం ఖరీఫ్ వరి సీజన్‌కు కాసంత ఊరటనిచ్చే అంశంగా చెప్పొచ్చు.

గొల్లపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం


వైద్యం కోసం చిట్టీలు తీసుకుంటున్న ప్రజలు


వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యురాలు రూహీ


వైద్యం కోసం వరుసలో నిలుచున్న జ్వరపీడితులు

- 13 మంది రక్తనమూనాల సేకరణ
- 'సాక్షి' కథనాలతో స్పందించిన అధికారులు

నెన్నెల: మండలంలోని గొల్లపల్లిలో శనివారం నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో వారం రోజుల నుంచి విషజ్వరాలు విజృంభిస్తుండటంతో ప్రజలు రోజు రోజుకూ మంచాన పడుతున్నారు. గ్రామంలో నెలకొన్న జ్వరాల తీవ్రతపై 'సాక్షి' 'గొల్లపల్లిలో విష జ్వరాలు', 'జ్వరాలు పెరుగుతున్నాయి' అనే శీర్షికతో వరుసగా కథనాలు ప్రచురించింది. దీంతో స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు రూహీ నేతృత్వంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరపీడితులకు ప్రత్యేక వైద్యం అందించారు.

రక్తనమూనాల సేకరణ..

గ్రామంలోని వంద మంది జ్వరపీడితులను పరీక్షించారు. వారిలో 13 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. నమూనాలను మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి పరీక్షలకు పంపారు. వైద్య, రెవెన్యూ, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులంతా గ్రామానికి వచ్చేలా చేసిన 'సాక్షి'కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరం మరో మూడు రోజులు నిర్వహించాలని కోరారు.

శిబిరంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సౌమ్య, ఈవోపీఆర్డీ వేణుగోపాల్, ఆర్‌ఐ గోవింద్, వీఆర్వో కరుణాకర్, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటరమణ, మెర్సీ, ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్లు రాజ్‌కుమార్, ప్రభాకర్, మల్లేశ్వరి, చీర్ల ఇందిరా, లలిత, ఏఎన్‌ఎంలు పద్మ, సుశీల, గంగ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించరూ..



బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ 2వ వార్డులో ఉన్న ఓ వీధిలో సరైన రోడ్డు లేకుండా పోయింది. దీంతో వార్డు ప్రజలు ఏళ్ల తరబడి నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో బురదతో తిప్పలు పడుతున్నారు. పాలకులు మారినా రోడ్డు దుస్థితి మారడం లేదు. ఇటీవల ఇసుక, సిమెంట్ తీసుకొచ్చినా కొందరు అడ్డంకులు సృష్టించడంతో రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఇప్పటికైనా సీసీ రోడ్డు నిర్మించి సమస్య లేకుండా చూడాలి. – మహ్మద్ శకీకపూర్, బస్తీవాసి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో 'హరితహారం'


తాండూర్: చౌటపల్లిలో మొక్క నాటుతున్న ఎస్సై రవి

నెన్నెల: నెన్నెల యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో యువకులు శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. వందకు పైగా మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి ఒక్కో మొక్కను దత్తత తీసుకుని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పుప్పాల రఘు, గాజు ప్రవీణ్, సురేశ్, ప్రవీణ్, అస్లాం, వెంకటేశ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లిలో హరితహారం...

తాండూర్: మండలంలోని చౌటపల్లిలో నిర్వహించిన హరితహారంలో ఎస్సై రవి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు.

ముత్యంపల్లిలో 'స్వచ్ఛభారత్'

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లిలో శనివారం శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పిచ్చిమొక్కలు తొలగించారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ సభ్యుడు రౌతు సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ యువత శ్రమదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రత్నం గోపాల్, కల్వల పోశం, సుజత, వేణు, రాజేశ్, చంద్రయ్య, కుమార్, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


బెల్లంపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

బెల్లంపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి ప్రొఫెషనల్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమ్మ అనాథ శరణాలయంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారాణి పాల్గొన్నారు. ఫొటో వీడియో గ్రాఫర్ల సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు వి.నాగేశ్వర్‌రావు, అధ్యక్షుడు కె.రాజేశ్, ప్రధానకార్యదర్శి కె.రాజ్‌కుమార్, కోశాధికారి ఎన్.శ్రీనివాస్, నాయకులు చక్రధర్, వేణు, సదానందం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్స్ ఉల్లాకుల నాగేశ్వర్‌రావు, లక్కాకుల రాజన్న, చంద్రశేఖర, కె.రాజేశ్‌ను సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు రాజలింగం, రాజన్న, కోశాధికారి ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్: తాండూర్ ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సేవాజ్యోతి శరణాలయంలో అనాథ పిల్లల కోసం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు పంబాల రమేశ్, ఉపాధ్యక్షుడు బండి సత్యనారాయణ, కోశాధికారి రాంటెంకి రమేశ్, ప్రధాన సలహాదారులు శ్రీనివాస్, సమ్మయ్య, న్యూస్ ఇన్‌చార్జి పుప్పాల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండల సీనియర్ ఫొటోగ్రాఫర్ సబ్బని సమ్మయ్యను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ మండల అధ్యక్షుడు మాచుకారి సంతోష్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సల్వాజి మహేందర్‌రావు, సంగీతరావు, ఉపాధ్యక్షుడు శంకర్, కోశాధికారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐవోఎస్ పరీక్షకు సర్వం సిద్ధం

- వయోజన విద్యా జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్

తాండూర్: నేడు నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వయోజన విద్యా జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తం నాయక్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన కార్యక్రమ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం కోఆర్డినేటర్లకు ప్రశ్నాపత్రాలు, మెటీరియల్ అందజేశారు. అమ్మనాన్నకు చదువు, ఉపాధి చదువు, ఐకేపీ చదువు, అంగన్‌వాడీ చదువు, సాక్షర భారత్ కార్యక్రమాల ద్వారా చదవడం, రాయడం నేర్చుకున్న వయోజనులు పరీక్ష రాయవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ గొర్లపల్లి తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రహరీ నిర్మించాలి



భీమిని: కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి. పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయి. అలాగే విషపురుగులు వస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి.

– కొండు నరేశ్, జన్కాపూర్

నీటి కష్టాలు తీర్చండి



భీమిని: టేకులపల్లి గ్రామంలో బోరు ఒకటే పని చేస్తుంది. గ్రామం అంతటికీ ఒకే ఒక బోరు దిక్కు. దీంతో తాగునీటికి కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వస్తుంది. అధికారులు పట్టించుకుని చెడిపోయిన బోర్లు బాగు చేయించాలి.

– ఎస్.సంతోష్, టేకులపల్లి





నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం (కాగజ్‌నగర్)11.00,2.00, 6.00, 9.00

సమాజసేవకు పునరంకితం కావాలి

బెల్లంపల్లి: ఏబీవీపీ కార్యకర్తలు సమాజ సేవకు పునరంకితం కావాలని ప్రాంత సహ సంఘటన కార్యదర్శి జమల్‌పూర్ నిరంజన్ సూచించారు. పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో రెండు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఏబీవీపీ ఎల్లవేళలా ముందుం టుందని తెలిపారు. దేశంలోనే ఏబీవీపీ అతిపెద్ద విద్యార్థి సం ఘంగా అవతరించిందని వెల్లడించారు. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణపరిషత్ జిల్లా సహకార్యదర్శి మద్దెర్ల శ్రీనివాస్, వ్యాపారవేత్త దుర్గాప్రసాద్, జిల్లా కన్వీనర్ అశ్విన్‌రెడ్డి, రాష్ట్ర వర్కిం గ్ కమిటీ సభ్యుడు చిలుముల కృష్ణదేవరాయలు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయిని మురళీశ్రావణ్, నగర కార్యదర్శి హిమవంతు పాల్గొన్నారు.



ఏబీవీపీ కార్యకర్తల శిక్షణ తరగతులనుద్దేశించి మాట్లాడుతున్న నిరంజన్

నెన్నెలలో వైద్య శిబిరం

నెన్నెల: మ్యాక్స్‌కూర్ ఆస్పత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆస్పత్రి మేనేజర్ కరుణాకర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై తీసుకోవల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తామ ని పేర్కొన్నారు. శిబిరంలో మొత్తం 106 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో సర్పంచ్ ఆస్మా, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, అడ్మినిస్ట్రేటర్ కిరణ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

Zone Guide

25న కవి సమ్మేళనం

కాసిపేట: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 25న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా కన్వీనర్ లింగంపల్లి ప్రేంరావు తెలిపారు. శనివారం ఇక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ కవి తాంజలి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో ఫంక్షన్‌హాల్‌లో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో కవులను సన్మానించనున్నట్లు తెలిపారు. కవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వాస్తవ లాభాలు ప్రకటించాలి

తాండూర్: సింగరేణి యాజమాన్యం 2016– 17 సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లో వాస్తవ లాభాలను ప్రకటించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి పేరం శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా కార్యదర్శులు కాటం లక్ష్మణ్, పల్లాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 2016– 17 ఏడాది లాభాలు రూ. 395 కోట్లు వచ్చినట్లు సంస్థ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. బొగ్గు ఉత్పత్తి అధికంగా సాధించినప్పుడు లాభాలు కూడా అదే స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. కార్మికులకు 30 శాతం లాభాల వాటా చెల్లించా లని డిమాండ్ చేశారు.

అవయవ దానానికి దంపతుల అంగీకారం

బెల్లంపల్లి: పట్టణానికి చెందిన ఓ దంపతులు అవయవ దానానికి ముందుకొచ్చారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అశ్విత ఫొటో స్టూడియో యాజమాని శ్రీరాముల సదానందం అతని భార్య నాగలక్ష్మి అవయవదానానికి అంగీకరించారు. పట్టణానికి చెందిన సాగర్‌బాబును స్ఫూర్తిగా తీసుకుని అవయవ దానానికి దంపతులు సిద్ధపడ్డారు. ఈమేరకు సదాశివ ఫౌండేషన్ తెలంగాణ నేత్ర అవయవ, శరీరదాతల సంఘానికి అంగీకార పత్రం ఇచ్చారు.

జోరు వాన..

- నియోజకవర్గవ్యాప్తంగా భారీ వర్షం

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో శనివారం భారీ వర్షం కురిసింది. వర్షంతో రోడ్లు, వీధులు జలమయమయ్యాయి. కాంటా చౌరస్తా నుంచి ఏఎంసీకి వెళ్లే ప్రధాన రహదారి భూడిదగడ్డ బస్తీ వద్ద వరద నీటితో నిండిపోయింది. ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. 30వ వార్డు భూడిదగడ్డ బస్తీలోని ఓ వీధిలో ఇళ్లలోకి నీళ్లు వచ్చి చేరాయి. గోల్‌బంగ్లాబస్తీ, రాంనగర్ ఇందిరమ్మ కాలనీ, బెల్లంపల్లి బస్తీ, హౌజింగ్ బోర్డు కాలనీ, కాల్‌టెక్స్, రైల్వే స్టేషన్ ఏరియా తదితర ప్రాంతాలలో నీటి మడుగులు ఏర్పడ్డాయి. లోతట్టు ప్రాంతాలలో వరద నీరు పోటెత్తి ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. భారీ వర్షంతో పుర ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు.


వర్షపు నీటితో నిండిన రోడ్డు


చెరువును తలపిస్తున్న రోడ్డు

చినుకు పడితే సెలవే..


సెలవు ప్రకటించడంతో ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

వేమనపల్లి: వర్షం కారణంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అప్రకటిత సెలవు ఇచ్చేశారు. పాఠశాల పైకప్పు చెడిపోయి, పెంకులు పగిలి ప్రమాదకరంగా మారింది. దీంతో వర్షపు నీటితో గదులన్నీ నిండిపోయాయి. పాఠశాలలో మొత్తం 144 మంది విద్యార్థులకు శనివారం 103 మంది వచ్చారు. గదులు చిత్తడిగా మారి విద్యార్థులు గదుల్లో కుర్చోలేని పరిస్థితి. కొద్దిసేపు విద్యార్థులను హైస్కూల్‌కు చెందిన పాత భవనంలో కూర్చోపెట్టి పాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజనం పెట్టి ఇంటికి పంపించినట్లు హెచ్ఎం తోకల నారాయణ తెలిపారు.

వర్షానికి కూలిన గోడ

నెన్నెల: మండలవ్యాప్తంగా శనివారం కురిసిన వర్షంతో గొల్లవాడలో సిరిగిరి శంకర్ అనే కూలీ ఇంటి గోడ పూర్తిగా కూలిపోయింది. సుమారు రూ.10వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నారు. ప్రభుత్వం తరుపున పరిహారం అందించాలని కోరారు.



కూలిన ఇళ్లు

కాసిపేట: మండలంలోని దేవాపూర్‌లో కురిసిన వర్షానికి కుమ్మరి అమృత ఇళ్లు కూలిపోయింది. ఆర్ఐ వరలక్ష్మి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.5వేల వరకూ ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.


కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ వరలక్ష్మి

ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. వర్షానికి భీమిని వాగు ఉప్పొంగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కన్నెపల్లి మండల కేంద్రంలో నాలీలు మొత్తం పూడుకుపోయాయి. దీంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఇళ్లలోకి చేరిన నీటితో ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.

వేమనపల్లిలో..

వేమనపల్లి: మండలంలో విస్తారంగా వర్షం కురిసింది. అసంపూర్తిగా ఉన్న డబుల్ రోడ్డు, ముత్తాపురం వేమనపల్లి రోడ్డు బురదమయంగా మారింది. నీల్వా యి వాగుపై ఉన్న తాత్కాలిక వంతెన బురదతో చిత్తడిగా మారింది. వేమనపల్లికి వచ్చే పల్లెవెలుగు ఆర్టీసీ బస్ రాకపోకలు నిలిచిపోయాయి. అతికష్టం మీద బైక్, ఆటో, జీపులు మాత్రమే తాత్కాలిక వంతెనపై నుంచి దాటుతున్నాయి. వర్షం కారణంగా నీల్వాయి ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతుంది.


భీమిని: ఇంట్లోకి చేరిన వర్షపు నీటిని బకెట్టుతో ఎత్తిపోసేస్తున్న రామయ్య

ఇంటర్వ్యూ

ఎంఆర్ టీకా వేయించాలి

అంశం : ఎంఆర్ వ్యాక్సినేషన్
అనీశ్, పీహెచ్‌సీ వైద్యుడు



భీమిని: మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) టీకా 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు తప్పక వేయించాలని భీమిని పీహెచ్‌సీ వైద్యుడు అనీశ్ కోరారు. ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: మండలంలో వ్యాక్సినేషన్ ఎలా సాగుతోంది.?

వైద్యుడు: ఎంఆర్ వ్యాక్సిన్ 15 ఏళ్లలోపు ప్రతి ఒక్కరికీ వేయించాలి. దీని వల్ల తట్టు, పొంగు వ్యాధులు రాకుండా ఉంటాయి. భీమిని, కన్నెపల్లి మండలాల్లో మొత్తం 6,080 మంది పిల్లలు ఉన్నారు. వారిలో ఇప్పటి వరకు 2,144 మందికి వ్యాక్సిన్ వేశాం.

సాక్షి: వ్యాక్సినేషన్ ఎప్పటి వరకూ కొనసాగుతోంది.?

వైద్యుడు: ఎంఆర్ వ్యాక్సినేషన్ సెప్టెంబర్ 25 వరకూ కొనసాగుతోంది. రెండు మండలాల్లోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలలో టీకా వేయిస్తున్నాం.

సాక్షి: జ్వరాల నివారణకు చర్యలు.?

వైద్యుడు: విషజ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నాం. కామెర్లు సోకిన వారిని మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నాం.

సాక్షి: తీసుకోవాల్సిన జాగ్రత్తలు.?

వైద్యుడు: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో మురుగునీరు గుంతలు లేకుండా చూసుకోవాలి.

మలిసంధ్యలో.. అండ..

నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేస్తారు. మంచి తల్లిదండ్రులుగా పేరు సాధిస్తారు.. బిడ్డల మీద పంచ ప్రాణాలు పెట్టేస్తారు.. ఇంత కష్టపడి పెంచినందుకు జీవితపు చరమాంకంలో నులక మంచం, డొక్కు చెంబు, సత్తుపల్లెం. ఇంతకన్నా గొప్పగా ఏం మిగలవు.. మరీ మాట్లాడితే వృద్ధాశ్రమాల పాలుజేస్తారు. జన్మనిచ్చినందుకు ఇదేనా ప్రతిఫలం. అలాంటి పండుటాకులను ఎవరిని పలకరించినా ప్రతీ ఒక్కరి ముఖంలో ఇవే ప్రశ్నలు తాండవిస్తాయి.



ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు



ఆశ్రమంలోని వృద్ధులు

వృద్ధులకు 'పెద్ద'దిక్కుగా..

- దాతల సహకారంలో 'శ్రీసాయి' వృద్ధాశ్రమం
- సింగరేణి సైతం చేయూత

నస్పూర్(మంచిర్యాల): మండల కేంద్రంలోని ఆర్‌కే–5 కాలనీ బ్యారెక్స్‌లోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమం నిరా దరణకు గురైన వృద్ధులకు అండగా నిలుస్తోంది. సింగరేణి రిటైర్ట్ కార్మికుల ఆలోచన, సేవా ధృక్ప దం నుంచి 2013 జనవరి 13న ఈ వృద్ధాశ్రమం ఏర్పడింది. అందరూ ఉన్నా పట్టించుకోక రోడ్డున పడ్డ వృద్ధులను చూసి చలించి వారిని ఆదుకోవడం కోసం రిటైర్డ్ కార్మికసంఘం అధ్యక్షుడు లక్కర్సు ఆగయ్య, కార్యదర్శులు సుద్దాల ప్రసాద్, మహ్మద్ జమాల్ ముందుకొచ్చారు. శ్రీసాయి వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి దాతల సహకారంతో కొనసాగిస్తున్నారు. ఈ ఆశ్రమ ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్యం నాలుగు క్వార్టర్లను కేటాయించి సహకరించింది. కన్న బిడ్డలకు భారమై, ఇంటినుంచి గెంటి వేయబడ్డ వృద్ధులను చేరదీసి వారి బాగోగులు చూస్తూ అండగా నిలుస్తోంది. వృద్ధాశ్రమంలో చేరిన వారి నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా స్వచ్ఛందంగా ఆశ్రయం కల్పిస్తున్నారు. నిర్వహణ కోసం దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నస్పూర్ వారసంత కూరగాయల వ్యాపారులు జీవితకాలం కూరగాయలు, బట్టల వ్యాపారి పత్తి గట్టయ్య ఏడాదికి రూ.36వేలు, తాళ్లపల్లి ఎంపీటీసీ బండారి సుధాకర్ ఏడాదికి రూ.15వేలు, వివిధ సంస్థలు, వ్యాపారులు, నాయకులు జీవితకాలం దాతలుగా ఉంటూ ఆశ్రమాన్ని కొనసాగిస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 2015 జనవరి 15న ఆశ్రమానికి ఉత్తమ సేవా సంస్థ అవార్డును రాష్ట్ర సర్కారు అందజేసింది. ప్రస్తుతం ఆశ్రమంలో 15మంది మహిళలు, ఐదుగురు పురుషులు ఉంటున్నారు. వారికి భోజనం, వసతి, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. దాతలు వారి పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలు, పెద్దల జ్ఞాపకార్థం ఆశ్రమంలో అన్నదానాలు, విరాళాలు అందజేస్తూ వృద్ధులకు అండగా నిలుస్తున్నారు. ఏడుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సొసైటీ ప్రస్తుతం వివిధ రంగాలకు చెందిన 42మంది కమిటీ సభ్యులతో కొనసాగుతోంది.



సీసీసీలోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమం

అందరూ ఉన్నా అనాథనైనా..



కొడుకులు ఉన్నా వృద్ధాప్యంలో పట్టించుకోకపోవడంతో అనాథనయ్యా. కన్నకొడుకులు, కోడళ్లు ఇంటి నుంచి గెంటి వేయడంతో ఆశ్రమం నాకు అండగా నిలిచింది. మాదారం గనిలో ఫిట్టర్‌గా పనిచేసి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేశా. పెద్ద కొడుకు మూడేళ్లు సింగరేణి ఉద్యోగం చేసి వదిలిపెట్టి కూలిపనికి వెళ్తున్నాడు. చిన్న కొడుకు క్యాటరింగ్ పనిచేస్తున్నడు. కొడుకులు, కోడళ్లు ఆదరించకుండా గెంటేయడంతో భిక్షం అడుకోవడం ఇష్టంలేక ఆశ్రమంలో చేరాను. ఆశ్రమ నిర్వాహకులు తండ్రిగా ఆదరిస్తూ బాగోగులు చూస్తున్నారు. నాలాంటి పరిస్థితి ఏతల్లిదండ్రులకు రావద్దని భగవంతుడిని కోరుకుంటున్నా.

– బండారి వెంకటి

దాతలు అండగా నిలవాలి



ఆశ్రమానికి దాతలు అండగా నిలించి వృద్ధులను ఆదుకోవాలి. కన్నకొడుకులు ఉండి తల్లిదండ్రులను అనాథలుగా వదిలివేసిన వారిని చూసి ఆదుకునేందుకు ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశాం. దిక్కులేని వారికి ఆసరా కల్పించడమే మా లక్ష్యం. దాతల సహకారంతో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇంటిని మరిపించేలా వృద్ధాప్యంలో మనసికంగా కుంగిపోకుండా ఉండేందుకు వృద్ధులకు ఆదరిస్తున్నాం. ప్రభుత్వం, మానవతావాదులు సహకారం అందించాలని కోరుతున్నాం.

– మహ్మద్ జమాల్, శ్రీసాయి వృద్ధాశ్రమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు

ఆశ్రమం ఆసరాగా నిలిచింది..



భర్త, కొడుకు ఇంటి నుంచి పంపించడంతో అనాథగా వృద్ధాశ్రమంలో చేరాను. రెండేళ్లుగా ఆశ్రమం నాకు అండగా ఉంటుంది. కొడుకు, భర్త కనీసం నన్ను చూడడానికి సైతం రావడం లేదు. కొడుకు సరిగా చూసుకోవడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాను. పోలీసులు పట్టించుకోకపోవడంతో కొడుకుకు భయపడి భర్త ఇంటి నుంచి బయటకు రాలేక నన్ను అనాథను చేశారు. నేనే వచ్చి ఆశ్రమంలో చేరాను. ఆశ్రమంలో బాగాచూసుకుంటున్నారు.

– కొండ రమణమ్మ

లింగి గ్రామస్తుల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహణ

- లింగి గ్రామస్తుల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహణ
- 2008లో ఆరుగురితో ప్రారంభం.. నేడు 42 మందికి ఆశ్రయం

తలమడుగు(ఆదిలాబాద్): మండలంలోని లింగి గ్రామస్తులు శ్రీ షిర్డీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 2008 నుంచి వృద్ధుల ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రారంభంలో సరిపడా సౌకర్యాలు లేకపోవడంతో వృద్ధులు రావడానికి ఆసక్తి చూపలేదు. 2010లో వృద్ధాశ్రమానికి పక్కా భవనాలు నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఆదిలాబాద్ చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా పక్కనే ఉన్న మహారాష్ట్రలోని మహోర్, నాందేడ్, కిన్వట్ ప్రాంతాల నుంచి వృద్ధులు వచ్చి చేరుతున్నారు. 2008లో ఆరుగురితో ప్రారంభమైన ఆశ్రమంలో ప్రస్తుతం 42 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతుండటం విశేషం.

అంకురార్పణ ఇలా..

తలమడుగు మండలంలోని మారుముల గ్రామం లింగి. అభివృద్ధిలో వెనుకబాటుకు గురైన గ్రామమది. గతంలో గ్రామస్తుల్లో ఐక్యత లేకపోవడం వల్ల తరచూ గొడవలు పడుతుండేవారు. 2005లో గ్రామస్తులు ఇంటికి కొంత చొప్పున చందాలు వేసుకొని శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. డబ్బులు సరిపోకపోవడంతో నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఆ తరుణంలో గ్రామానికి వలస వచ్చి, అనంతరం ఉద్యోగం రావడంతో వెళ్లిపోయిన డి.అశోక్‌కుమార్ ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం చేశారు. దీంతో ఆలయ పనులు పూర్తి చేశారు. ఈ సంఘటనతో గ్రామస్తుల్లో ఆలోచన మొదలైంది. ఐకమత్యంగా ఉంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని భావించారు. అలా గుడి తర్వాత బడిని ఏర్పాటు చేసుకున్నారు. పంటలకు సాగునీటి కోసం కుంటలను నిర్మించుకున్నారు. అనంతరం వృద్ధులకు అండగా నిలువాలనే ఆశయంతో వృద్ధాశ్రమాన్ని నెలకొల్పారు. అప్పటినుంచి గుడి(ఆలయం), బడి (పాఠశాల), తడి(సాగునీరు), ఒడి(వృద్ధాశ్రమం) నినాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు.



లింగి గ్రామంలోని వృద్ధాశ్రమం

ఏడుగురితో కమిటీ...

గ్రామానికి చెందిన డి.అశోక్‌కుమార్, తోట శివ్వన్న, మంగళి గంగయ్య, చెవ్వ గంగయ్య, గుకుంటి ఆశోక్, బుషప్ బాపన్న, గంగరాంలతో ఓ కమిటీని ఏర్పాటు చేసి వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామస్తుల సేవాభావం గురించి తెలుసుకున్న పలువురు మానవతావాదులు ఇక్కడికి వచ్చి తమవంతు సాయం అందజేస్తున్నారు. ఆశ్రమానికి అవసరమైన బియ్యం, పప్పులు ఇతర వస్తువులు ఇస్తున్నారు. జిల్లాకేంద్రంలో పలు దుకాణాల్లో చందాబాక్స్‌లు పెట్టి విరాళాలు సేకరిస్తున్నారు. వృద్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందిస్తూ.. వారి బాగోగులు చూసుకుంటున్నారు.

'సెడ్స్'.. నీడలో

50 మందికి ఆశ్రమం

ఆదిలాబాద్‌రూరల్: మావల గ్రామ పంచాయతీ పరిధిలోని సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2006-07 సంవత్సరంలో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఐదుగురు వృద్ధులు ఉండగా ప్రస్తుతం ఈ సంఖ్య 50కి చేరింది. కుమారులు ఉన్నా పట్టించుకోకపోవడంతో పలువురు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. అలాంటి వారి బాధలు వారి మాటల్లోనే...



ఆశ్రమంలో భోజనం చేస్తున్న వృద్ధులు


కాన్పు లేదు

నాది నిర్మల్ జిల్లా బీరవెల్లి గ్రామం. నాకు పిల్లలు లేకపోవడంతో అన్న బిడ్డను దత్తత తీసుకున్నా. వారి పెళ్లి కూడా చేశా. వారికి పిల్లలు పుట్టాక వారి ఆలనపాలన కూడా చూసుకున్నా. వారికి నా వద్ద ఉన్న రూ.70వేలు ఇచ్చి, ఇళ్లు కూడా కట్టిచ్చిన. నాకు కీళ్ల నొప్పుల బాధ ఉంది. నాతో పని చేత కాకపోవడంతో అన్నం పెట్టడం మానేసి నా బంధువులు వృద్ధాశ్రమంలో చేర్చారు. నాలుగేండ్ల నుంచి ఇక్కడే ఉంటున్నా. పింఛన్ కోసం రెండు నెలలకు ఒకసారి మా ఊరికి వెళ్తా.

– రాజవ్వ



పిల్లలు లేరు



నా సొంతూరు తాంసి మండలం కప్పర్ల గ్రామం. కొన్నేళ్ల కిందట నా భర్త చనిపోయిండు. నాకు ఒక కొడుకు ఉండే. వాడి పెళ్లి చేశాను. ఇంట్లో సరిగా చూసుకోకపోవడంతో ఏడాది కింద ఇక్కడ చేరాను. నా కొడుకు ఆరు నెలల కిందట కరెంట్ షాక్‌తోటి చనిపోయిండు. నాకున్న మూడెకరాలు ప్రస్తుతం కోడలు ఇతరులకు కౌలుకిచ్చి ఆ కౌలు తనే తీసుకుంటంది. నేను ఈడ ఉంటూ బతుకుతున్నా. ఇక్కడ నన్ను మంచిగా చూసుకుంటండ్రు.

– బత్తుల లక్ష్మి

మలిదశలో మడమతిప్పని పోరు



ధర్నా చేస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికులు(ఫైల్)

బెల్లంపల్లి: మృత్యు గుహల్లాంటి బొగ్గు బావుల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కార్మికులు జీవిత చరమాంకంలోనూ పోరు సల్పుతున్నారు. శేషజీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన రిటైర్డు కార్మికులు తమ సమస్యల పరిష్కారంలో పోరాటాలు చేస్తున్నారు. చాలీచాలని పింఛన్ డబ్బులు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచాలని పోరు బాటను ఎంచుకున్నారు. బెల్లంపల్లి కేంద్రంగా తెలంగాణ సింగరేణి రిటైర్డు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులు సంఘటితంగా ఏర్పడ్డారు. ప్రతినెల సింగరేణి కంపెనీ చెల్లిస్తున్న పింఛన్ సరిపోకపోవడంతో రోడ్డు కెక్కుతున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు ,నిరసన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. పదో వేజ్‌బోర్డు చర్చల్లో రిటైర్డు కార్మికుల పింఛన్ పెంపుదలపై కోలిండియా యాజమాన్యతో చర్చించి, ఒప్పించాలని ఒత్తిళ్లు తేవడానికి జాతీయ కార్మిక సంఘాల కార్యాలయాల ముందు బైటాయించి ఆందోళనలు చేస్తున్నారు. బెల్లంపల్లిలో ఉన్న వందలాది మంది రిటైర్డు కార్మికులు సదరు సంఘం ఆధ్వర్యంలో విధిగా ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలపై చర్చిస్తున్నారు. ఇంటి సమస్యలు, కష్టసుఖాలను చర్చించి ఒకరినొకరు ఓదార్చుకుంటున్నారు. పింఛన్ పెంపుదల కోసం వృద్ధులు సాగిస్తున్న ఆందోళనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.

వయోవృద్ధులకు ఓ సంఘం..

ఆదిలాబాద్‌రూరల్: వయోవృద్ధుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2009లో తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య సంఘాన్ని 30 మందితో ఏర్పాటు చేశారు. వీరికి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఒక గది కేటాయించారు. ఇక్కడ రోజూ వయోవృద్ధులు కలుసుకుంటారు. వారి ఆరోగ్య, ఇతర సమస్యలపై చర్చించుకుంటారు. సమాఖ్యలో సభ్యత్వం కోసం తెల్లకార్డున్నవారు రూ.110, పింక్‌కార్డున్నవారు రూ.210 చెల్లించాలి. సభ్యత్వం ద్వారా వచ్చిన మొత్తాన్ని సంక్షేమంతో పాటు సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తారు.

సమస్యలుంటే అధికారుల దృష్టికి..



వయోవృద్ధులకు ఎలాంటి సమస్యలున్నా కౌన్సెలింగ్ నిర్వహిస్తాం. అప్పటికీ పరిష్కా రం కాకుంటే కాకపోతే కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రస్తుతం రైలులో 58 ఏళ్లు నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్లు దాటిన పురుషులకు 40 శాతం రాయితీ ఇస్తున్నారు. బస్సుల్లో సైతం రాయితీ ఇవ్వాలనే డిమాండ్ ఉంది.

–డాక్టర్ సుధాకర్, తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య, జిల్లా అధ్యక్షుడు

ఆరోగ్యం జాగ్రత్త..!



డాక్టర్ సుమలత, వైద్యనిపుణురాలు

ఆదిలాబాద్‌అర్బన్: సీనియర్ సిటిజన్‌లకు బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు తరుచూ వస్తుంటాయి. ప్రధానంగా వీటిని అదుపులో ఉంచుకోవాలి. ఒక్కో సమయంలో కింద జారిపడిన కూడా ఎముకలు విరిగే అవకాశాలు ఉన్నాయి. వయస్సు పైబడిన కొద్ది కిడ్నీ సమస్యలు రావడం, నడక తగ్గుముఖం, కంటిచూపు మందగించడం, వినికిడి శక్తిని కోల్పోవడం లాంటివి జరుగుతాయి. దీంతో ఆకలి కూడా పుట్టదు. ఆ వయస్సులో వారు ఎక్కువగా నీరు తీసుకోలేరు. అందుకే ఏ వ్యాధి వచ్చినా అంతతొందరగా నయం కాదు. ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడితే వ్యాధులను నయం చేసే అవకాశాలు ఉన్నాయి.

ఇలా చేయడం బెటర్..

వృద్ధాప్యంలో ఉన్న వారు ఉత్సాహంగా ఉండే విధంగా చూడాలి. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత మార్నింగ్ వాక్‌కు వెళ్లడం, యోగా చేయడం, తాగునీటిని ఎక్కువగా తీసుకోవడం, ఉద్యావనాల్లో, కొత్త ప్రదేశాలకు వెళ్లి ఎక్కువ సేపు గడపడం లాంటి చేస్తుండాలి. దీంతో సాధారణంగా ఉన్న వ్యాధులు కంట్రోల్‌లో ఉండడంతో పాటు ఇతర వ్యాధులు రాకుండా ఉంటాయి. కుటుంబ సభ్యులు సైతం సీనియర్ సిటిజన్లను బాధ పెట్టకుండా, వారిపట్ల ఆత్మీయంగా వ్యవహరిస్తుండాలి.